విశాలాంధ్ర చందా వివరాలు

	ఏజెంటుద్వారా	పోస్టుద్వారా
నెలకు	రు 1-50	రు 8-10
3 నెలలకు	22-50	24-30
6 నెలలకు	44-00	47-60
సంవత్సరమునకు	88-00	95-20

ఆదివారంతోసహా దినపత్రిక 25 పైసలు

VISHALAANDHRA Phone No. 75301 ఉదయం ★★★ Regd No H/VJ/47

విశాలాంధ్ర

704689

సంపుటి 25 సంచిక 148 | విజయవాడ 13—9—75 శనివారం | 6 పేజీలు 25 పైసలు

ఆయుర్వేద మందుల కిట్ తయారీ

కేంద్ర పరిశోధనా కుండలిచే

న్యూఢిల్లీ, సెప్టెంబరు 11

కేంద్ర ఆయుర్వేద హోమియోపతి పరిశోధనామండలి సాధారణంగా వచ్చే జబ్బులన్నింటికీ ఎక్కడికైనా తీసుకువెళ్ళేందుకు వీలైన ఆయుర్వేద మందుల కిట్‌కు తుదిరూపం యిచ్చింది

ఆ కిట్టులో నిరపాయమైన, ప్రాణాలను రక్షించే 32 ప్రధానమైన మందులు వుంటాయి వాటిని గాలిచొరని ప్లాస్టిక్ సీసాలలో భద్రపరుస్తారు ఆ మందులతోబాటు ఒక గైడ్ పుస్తకం కూడా వుంటుంది

ఇదీలోకం

దొంగతనం ఎందుకు చేశానంటారా, మరేం లేదండీ, సినిమా హీరోలాగా వుండాలని.

చిలియన్ ఫాసిస్టులకు మావోవాదుల వత్తాసు

మాస్కో, సెప్టెంబరు 12

చిలియన్ రసాయన పరిశ్రమనుండి పెద్ద మొత్తంలో నరుకులను కొనే ప్రయత్నంలో చైనా రాయబారాలుజరుపుతున్నదని చిలీ ఎత్రికలా పెర్సెనాదేలా వ్రాసింది చైనా విదేశీ వాణిజ్య సంస్థల కోరికపై వస్తువుల మచ్చులు పెకింగుకు పంపబడ్డాయి ఈ బేరం చిలీ-చైనాల సంబంధాలు పెంపొందడానికి సాయపడుతుందని ఆ పత్రిక వ్రాసింది

ప్రజాతంత్ర వాదులపై చిలియన్ ఫాసిస్టు ప్రభుత్వం జరుపుతున్న భయంకర హింసా దర్యాలను ప్రపంచమంతటా అసహ్యతి పెచ్చుపెరుగుతున్న సమయంలో వారితో సహకరించడానికై మావోవాదులు సంసిద్ధతకు ఇంతకన్నా వేరు నిదర్శనం పనిలేదు పినోచెట్ యెడ తమకు వ్యతిరేకతలేదని చూపేందుకు అవకాశం దొరికితే చైనా విడవడంలేదు

చిలీలో అధ్యక్షుడ్ అయిన చిలీ ప్రభుత్వాన్ని కొంగించేకనే ఆ దేశపు నరుకులను చైనా దండిగా కొంటూంది. సాల్వాడార్ అంటెడీ ప్రభుత్వం వున్న 3 నెలల్లో రెండు దేశాల వాణిజ్యం టర్నోవరు 120 మిలియన్ల డాలర్లయితే ఒక్క 1974 లోనే అది 100 మిలియన్లు వుంది

చిలీ ప్రభుత్వంతో ఆర్థిక, సాంకేతిక సహకారానికై దీర్ఘకాల ఒప్పందం కుదుర్చుకోనేందుకు త్వరలోనే పెకింగు మంచి రాయబారవర్గం రానున్నదని కాంటియాగో వార్తలు తెలుపుతున్నాయి ట్రేడ్ యూనియన్‌ల వొత్తిడిపై ఎన్నిసు యూరపియను దేశాలు చిలీకి ఆయుధాలు అమ్మడం మానివేసిన సమయంలో చైనా ఈ పనికి పూనుకొంది.

చైనా విధానాన్ని చిలీ కమ్యూనిస్టుపార్టీ ఖండించింది ప్రపంచ విప్లవోద్యమం ప్రజాత ప్రోద్యమం నడుస్తున్న దారిని పెకింగ్ పూర్తిగా వదిలివేసిందని చిలీ కమ్యూనిస్టుపార్టీ తన ప్రకటనలో తెలిపింది. పెకింగ్ తన అంతర్జాతీయ బాధ్యతలను నిర్లక్ష్యంచేసి, సామ్రాజ్యవాదుల వ్యూహ విన్యాసాలకు తోడ్పడుతూంది

పౌర హక్కులు ఉల్లంఘించి విష పదార్థాల పరిశోధనలు

అమెరికా సైనిక కార్యాలయం, సి ఐ. ఎ. లచే

న్యూయార్క్, సెప్టెంబరు 14

అమెరికా సైనిక కార్యాలయం కేంద్ర గూఢచారిశాఖ, యింతవరకు పరిశోధించని కొన్ని మందులను ఆహార పదార్థాలను ప్రజలపై ప్రయోగించడంద్వారాను, కొన్ని సందర్భాలలో ఆ మందు ఏమిటో ప్రజలకు తెలియకుండా బలవంతంగా మందులు ప్రయోగించడంద్వారాను అమెరికా పౌరుల మానవ హక్కులను ఉల్లంఘించాయని ఒక సమితి నివేదికలో వెల్లడైంది

అమెరికా సైనికకార్యాలయ సి ఐ ఎ, యర్ యస్ డి తదితర మందులపై కొనసాగించిన పరిశోధనలపై సెనెట్ కమిటీ జరిపిన పరిశీలనలో పై అంశం వ్యక్తమైనట్లు సెనేటర్ ఎడ్వర్డ్ కెనెడీ వర్ణించారు

సి. ఐ ఏ. అధ్యక్షుని ఉత్తరువులను ధిక్కరించి, ఏజెంట్ల ఆత్మహత్యలకోసం, తదితర దురాక్రమణ చర్యలను దృష్టిలో వుంచుకుని ఆత్మహత్యలు చేసుకోడానికి మాత్రలుగా వినియోగించేందుకు పేరి-ఫిష్ (ఒకరకం చేప) నుండి తయారు చేసిన టాక్సిటాక్సిన్‌ను నిలవ చేసి దని సెనెట్ కమిటీ జరిపిన మరొక పరిశీలనలో బయటపడినట్లు ఆయన తెలిపారు. అయితే ఆ విషయాన్ని గురించి ఆయన వివరించలేదు

టాక్సిటాక్సిన్ జేమ్సుబాండ్ నవలలో వ్రాసిన వస్పర్ ఫిష్ విషం లాంటిదే. జపాను సరిగా అదేరకం విషాన్ని తయారు చేసింది.

టాక్సిటాక్సిన్ అతి తొందరగా పని చేస్తుంది దానికి విరుగుడుకూడా ఏమీ లేదు సి ఐ. ఎ. టాక్సిటాక్సిన్‌తో బాటు జాచుపాము విషాన్ని కూడా నిలవ చేసింది ఇవేకాక యింకా అనేక రకాల ప్రమాదకరమైన విష పదార్థాలను పెద్దఎత్తున నిలవ చేసిందని ఆయన తెలిపారు

అమెరికా సైనిక కార్యాలయం సైన్యం పైన తెలిసిన ఎత్తాన పరిశోధనలకు ఆర్థిక సహాయం అందచేశాయి

సెనెట్లర్ కమిటీ జరిపిన పరిశీలనలో యీ క్రింది అంశాలు కూడా బయటపడ్డాయి

ఉన్నత రహస్య క్రమియుద్ధ పరిశోధన విభాగపు అధినేత, రిటైరైపోయిన ఒక సైనిక కల్నల్, తనకు తానుగానే, ఏమి జరుగుతుందో తెలియకుండా, కాక్‌టైల్ పార్టీలో యర్ యస్ డి. కలిపాడు దీనితో ఆయనకు ఎంతో భయంకరమైన అనుభవాలు కలిగాయి

సి. బి. ఎ ఉద్యోగి ఫ్రాంక్ ఓల్సన్ అదేవిధమైన ప్రయోగంవల్ల, న్యూయార్క్‌లోని ఒక భవనంలో 10 వ అంతస్తునుండి క్రిందికి ఎడిపోయి చచ్చిపోయాడు

మిన్నెసోటా విశ్వవిద్యాలయంలో వైమానికరంగం నిర్వహించిన పరిశోధన సందర్భంగా, యర్. యస్. డి ప్రయోగంవల్ల, మూడంతస్తుల భవనంనుండి బయటికి దూకడానికి ప్రయత్నించినట్లు పరిశోధన జరుపుతున్న ఒక యువమహిళ చెప్పింది

యుర్ యస్ డి కలపడంవల్ల ఏవేవో విషయాలు పరిశోధనగా జ్ఞాపకానికి వచ్చాయనీ, రెండు సంవత్సరాలలో వల మూర్ఛ వ్యాధి వచ్చిందనీ రిటైరైన సైనికాధికారి ఒకరు చెప్పారు

ఆహారం, మందులకు సంబంధించిన ప్రయోగాలను చట్టం ప్రకారం కొంతమంది వ్యవేక్షణలోనే తప్పనిసరిగా జరగాలి కాని సైనిక కార్యాలయం నిర్వహించిన విషపదార్థాల పరిశోధనలో అన్ని అధికారాలు సైనిక కార్యాలయానికే దత్తం చేయబడ్డాయని ఆయన చెప్పారు.

స్పినోలా ప్రకటన

నాపోలీ (బెజిల్), సెప్టెంబరు 11

ప్రవాసంలోవున్న పోర్చుగీస్ మాజీ అధ్యక్షుడు జనరల్ అంటోనియోడిస్పినోలా "పైన్యాలు బ్యారక్‌లకు వెళ్ళి, ఏ విధమైన నియంత్రణాన్నైనా వ్యతిరేకించవలసిందిగా పోర్చుగీస్ సైనికులకు విజ్ఞప్తి చేశారు

ఎస్టాడో డిసావో పౌలో పత్రికకు పాసిన్ స్పినోలా యిచ్చిన ఇంటర్వ్యూను, నిన్న ఆ పత్రిక మొదటి పేజీలో ప్రకటించింది.

ఏ విధమైన నియంత్రత్వానికైనా నేను వ్యతిరేకిని అందుచేతనే చిలీ మిలిటరీ జుంటా నాయకుడు జనరల్ ఆగస్టోపినోచెట్‌ను తాను అనుసరించడంలేదు అతడి పాలసీలను నేను ఎన్నడూ అంగీకరించను" అని చెప్పుకున్నారు.

పోర్చుగీల్‌లో తిరిగి అధికారంలోకి వచ్చేందుకు కుట్ర జరిపేందుకు స్పినోలా ప్రయత్నిస్తున్నట్లు వచ్చిన వార్తలను ఆయన నిరాకరించినట్లు ఆ పత్రిక ఏలేకరి తెలియజేశారు.

పోర్చుగీల్‌లో వాస్కోగాన్ కాల్వెస్ రాష్ట్రపతి మంత్రివర్గాన్ని కూలద్రోసేందుకై గత సెప్టెంబరులో స్పినోలా విఫలమైన కుట్రకు నాయకత్వం వహించినట్లు తెలుస్తోంది

జపాన్‌లో కృష్ణభక్తుల హింసాకాండ

టోక్యో, సెప్టెంబర్ 2

హరేకృష్ణ భక్త సమాజాల విదేశీ మిషనరీలను జపాన్ నిషేధించింది.

ఈ భక్తులు తమసమాజం పుస్తకాలు అమ్మేటపుడు హింసాకాండకు పాల్పడ్డారు ఈ సమాజానికి చెందిన అమెరికన్ భక్తుడిని జపాన్ ప్రభుత్వం బహిష్కరించింది. కాషాయ వస్త్రధారులైన ఈ విదేశస్తులు నివాస పత్రాలను పునరుద్ధరించబోమని ప్రభుత్వ ప్రతినిధి చెప్పారు.

కృష్ణభక్తి గ్రంథాలు అమ్మేటపుడు వీరు హింసాకాండకు పాల్పడిన ఘటనలు పది ఉన్నాయి ఈ మిషనరీల కార్యకలాపాల ధోరణి మెరుగుపడలేదు అని ఆయన అన్నారు

బహిష్కరించబడిన అమెరికా భక్తుడి పేరు జార్జి బాకర్ వయసు 26 సంవత్సరాలు. ఈ మనిషి జపాన్‌లో చట్టవిరుద్ధంగా ప్రవేశించాడు విమానాశ్రయంలో వలసల అధికార్లు ఇతన్ని అడ్డగించగా ఎలాగో తప్పించుకున్నాడు తర్వాత ఇతను టోక్యోలోని హరేకృష్ణదేవాలయంలో దాగున్నట్లు తేలింది

పదేళ్ళ క్రితం భారత్‌లో పుట్టిన ఈ కృష్ణభక్త సమాజం యూరప్, అమెరికాలకు అతి వేగంగా వ్యాపించింది ఈ సమాజం అంతర్జాతీయ కేంద్ర కార్యాలయం అమెరికాలోనూ, దాని స్థానం టోక్యో ఉత్తరాన సాయితామాలోను ఉంది.

ఢాకా, సెప్టెంబరు 12

బంగ్లాదేశ్ కొత్త ప్రభుత్వాన్ని జాంబియా గుర్తించినట్లు బంగ్లాదేశ్ రేడియో నిన్న ప్రకటించింది

వచ్చే ఏడు ఆహారోత్పత్తిలో స్వయం పోషకత్వం

కొచ్చిన్, సెప్టెంబరు 12

వచ్చే యేడాది జూన్ నాటికి భారత్ 10.5 కోట్ల నుండి 11 కోట్ల టన్నుల వరకూ ఆహార ధాన్యాలను ఉత్పత్తి చేయవచ్చు.

వచ్చే ఏడాదికి ఆహారోత్పత్తిలో దాదాపు స్వయంసమృద్ధి సాధించగలమని కేంద్ర వ్యవసాయ స్టేట్ మంత్రి శ్రీ సానవాజ్‌ఖాన్ సడక్కడి పత్రికలవారితో అన్నారు.

ఈ ఏడు వర్షాలు బాగా పడ్డాయి ఎప్పుడూ కరువుతాండవించే ఉత్తర ప్రదేశంతో కూడా ఇప్పుడు వర్షాలు బాగున్నాయి ప్రస్తుతం అక్కడ గోధుమక్వింటాల్ ధర రు 105 మాత్రమే మనిషికి రేషన్ షాపులో గోధుమలే ఎక్కువ ధరతో ఉన్నాయి అక్కడ క్వింటాల్‌కు రు 145 వరకూ చెల్లించాలి అన్నారు.

కొత్త మొక్కజొన్న పంట వచ్చేనెల ప్రారంభంలోనే మార్కెట్‌కు రావచ్చును రానున్న మంచి పంటల దృష్ట్యా 80 లక్షల టన్నుల ఆహార ధాన్యాలు నిల్వ చేద్దామను కుంటున్నాం గత లో కూడా ఇంతే నిల్వ చేశాం కొంతకాలం క్రితం అది పిందు తుంది అన్నారు

మరిన్ని ప్రాంతాలకు నీరు అందించేందుకు సప్లిమెంటరీయస్ నదులను సంధానించే పథకాన్ని రు 700 కోట్ల ఖర్చుతో అమలు చేస్తున్నామన్నారు. దీనివల్ల పంజాబ్ హర్యానా కేగాక రాజస్థాన్ ఎడారి ప్రాంతానికి గూడా 80 లక్షల ఎకరాలకు నీటి సౌకర్యం కలుగుతుంది

సగానికిపైగా గ్రామాల్లో పన్నులు పూర్తిగా వసూలు

కడపజిల్లా పంచాయతీలకు కలెక్టర్ ప్రశంసలు

కడప, సెప్టెంబరు 12

కడపజిల్లాలోని 646 గ్రామ పంచాయతీలకుగాను 335 పంచాయితీలు 1974 - 75 సంవత్సరంలో పన్నులు నూటికి నూరుపాళ్ళు వసూలు చేశాయి జిల్లా కలెక్టరి శ్రీ పి యల్. సంజీవరెడ్డి యీ విషయం నిన్న వెల్లడించారు

100 శాతం పన్నులు వసూలు చేసిన పంచాయతీలలోని మిగిలిన కలెక్టర్లకు ఒక నెల జీతం లోనుకు బహుమతులు యివ్వబడుతుందని ఆయన తెలిపారు.

మాతృదేశంలో అత్యవసర పరిస్థితి ప్రకటనను సమర్థిస్తూ అలాగే బ్రిటిష్ పత్రికలు, రేడియో చేస్తున్న వక్రీకరణలకు నిరసనగా లండన్‌లోని భారతీయులు ఈ నెల 7న జరిపిన ప్రదర్శనదృశ్యం. (ఫోటో పి ఐ బి)

1975-76లో 6శాతం అభివృద్ధి రేటు

రిజర్వు బ్యాంకు నివేదిక అంచనా

బొంబాయి, సెప్టెంబరు 12

1975 76 వ సంవత్సరంలో భారత ఆర్థికవ్యవస్థలో 1974 75 లో జరిగిన అపకృత్తి గాలిపే 2 శాతం అభివృద్ధికి బదులు 5 నుండి 6 శాతం వరకు అభివృద్ధి చెందేందుకు అవకాశం ఏర్పడింది

ప్రస్తుతం ఏర్పడిన ధరల స్థిరత్వం, 1974-75 రిజర్వుబ్యాంకు వార్షిక నివేదిక దృష్ట్యా ఎక్కువ ఆర్థికాభివృద్ధిఅవకాశాలు కలవని అంచనా వేయబడింది

సరవరా, గిరాకీ పరిస్థితులో కొంత వరకు సమతులనం పునఃప్రతిష్ఠించబడిన దృష్ట్యా, 1974-75 సంవత్సరం ఆర్థిక వ్యవస్థలో వచ్చిన అభివృద్ధి దృష్ట్యా, పై అంచనా వేయటం జరిగింది మూలాలు పరిస్థితులు నెలకొల్పేందుకై జరిగిన కృషిలో అభివృద్ధి సాధించినందువల్ల 1975-76 లో అభివృద్ధి బాగానే వుండగలదని అభిప్రాయానికి రావడం జరిగింది.

అత్యవసర పరిస్థితి, నూతన ఆర్థిక కార్యక్రమం ప్రకటన ఫలితంగా ఆర్థిక వ్యవస్థలో ఒక నూతన మార్గదర్శక భావం ఏర్పడి, పారిశ్రామిక శాంతి అంతవరకు సంక్షోభంతో వున్న పెట్టుబడి మార్కెట్ కొంతవరకు పుంజుకోడానికి అవకాశం ఏర్పడిందని ఆ నివేదిక తెలియజేసింది

పారిశ్రామిక రంగంలో ఉన్నత అభివృద్ధి రేటు సాధించేందుకు, గ్రామీణపరిశ్రమలు గిట్టుబాటుగా వుండేటు నిర్వహించడానికి అవకాశం ఏర్పడింది అనేక రాష్ట్రాలలో విద్యుచ్ఛక్తి పరిస్థితి ప్రముఖంగా అభివృద్ధి చెందింది. దీనికితోడు, రవాణాలో ఏర్పడిన యిబ్బందులు తొలగిపోతే, ఉత్పత్తి శక్తి బాగా అభివృద్ధి చెందుతుంది 1975-76 సంవత్సరానికి ప్రణాళిక పెట్టుబడిని 23 శాతం పెంచడంలో, ఆ మొత్తం రు. 5,978 కోట్లకు పెరిగింది ప్రైవేటు రంగపెట్టుబడుల రంగే, ప్రభుత్వరంగపెట్టుబడులు పెరిగిన దృష్ట్యా, పెట్టుబడిని ఆ విధంగా పెంచడంవల్ల, ప్రైవేటు రంగ పెట్టుబడులపైన దాని ప్రభావం ఎంతగానో వుంటుంది

రుణాల వసూళ్ళపై కూడా రిజర్వుబ్యాంకు ప్రవేశపెట్టడం, ఋణ గరిష్ఠ పరిమితి చట్టాలను పటిష్టపరచడం అమలుజరపడం, భూమి లేని కార్మికుల పరిస్థితులను అభివృద్ధి పరచినందువల్ల వ్యవసాయ ఉత్పత్తి ఎక్కువగా జరిగేందుకు అవకాశాలు ఏర్పడ్డాయనికూడా ఆ నివేదిక తెలిపింది.

1975-76 సంవత్సరంలో ధాన్యసేకరణ, ఆహారధాన్యాల దిగుమతి కార్యక్రమాలదృష్ట్యాను, ప్రభుత్వ పంపిణీ వ్యవస్థ నిర్వహణకు ఎక్కువగా నిలవలు ఏర్పాటు చెయ్యడానికి అత్యవసర పరిస్థితి ప్రకటించిన అనంతరం ఏర్పడిన ధరల స్థిరత్వాన్ని కొనసాగేట్లు చర్యలు తీసుకోవాలి.

ఎగుమతుల విషయంలో అనుసరించవలసిన వైఖరి స్పష్టంగానే వుందనీ ప్రపంచంలో సరుకుల ఉత్పత్తిభారా పెరిగిన దృష్ట్యా 1974-75 వ సంవత్సరంలో అధిక స్థాయిలో జరిగిన ఎగుమతులు, 1975 76 సంవత్సరంలో కూడా అలాగే వుండగలవని భావించడం అవాస్తవికమని ఆ నివేదిక తెలియచేసింది. 1975 వ సంవత్సరం చివరి అరు మాసాల్లో ఏర్పడిన మాంద్యంనుండి పారిశ్రామిక దేశాలు కోలుకోవడం ప్రారంభమయిందనీ, అయితే ఆ అంశం ఒక్క భారతదేశ ఎగుమతులపై ప్రముఖమయిన ప్రభావంవేయజాలదనికూడా తెలిపింది. ఎగుమతులలో 8 నుండి 10 శాతం వార్షిక అభివృద్ధిరేటు సాధించాలంటే ప్రత్యేకమయిన చర్యలు తీసుకోవలసిన ఆవశ్యకతకలదని ఆ నివేదిక నొక్కి చెప్పింది. ఎగుమతుల అభివృద్ధికి యింతకు పూర్వమే తీసుకున్న చర్యలు ఉత్పత్తి అవసర సరుకుల సరఫరాకు చేసిన అభివృద్ధికర చర్యలు దిగుమతి లైసెన్సుల విధానాలను సులభతరంచెయ్యడం వంటి ఏర్పాట్లను ఆ నివేదిక సమీక్షకలోకి తీసుకొంది. దిగుమతుల చెల్లింపులలో పెరుగుదలకు అవకాశం లేదనీ తెలిపింది.

మీడియ పెరుగు అభివృద్ధి అవకాశాలు ఉత్సాహకరంగా వున్నాయి మాత్రాన, ప్రస్తుతం అమలులోవున్న పరిమిత ద్రవ్యరుణ నిధానాలను సడలించరాదని ఆ నివేదిక తెలిపింది.

1974-75 లో కొద్దిపాటి ధరలు పెరిగాయనీ, బోకు. ధరలు మాత్రం గత జూన్ 28, జూలై 19 వ తేదీల మధ్య ఒక శాతం పడిపోయాయని తెలిపింది.

ద్రవ్య, ఆర్థిక విధానాలు ఖచ్చితంగా అమలు జరపడం డొంగ నిల్వలను, స్మగ్లింగును అరికట్టేందుకు చర్యలు తీసుకోడంవల్ల బోకు ధరలు తగ్గాయని తెలిపింది

పత్రికా వ్యవస్థకు సంబంధించి మార్పులు

సంపాదకులకు, శ్రీ శుక్లా హామీ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 12

పత్రికా రంగానికి చెందిన సంపాదకులు, పాత్రికేయులు యితర వర్గాలను సంప్రదించిన తర్వాతనే వ్యవస్థా పూర్వకమైన మార్పులను సంబంధించి ఏ నిర్ణయమైనా చేయనున్నట్లు కేంద్ర సమాచారశాఖ మంత్రి శ్రీ విద్యా చరణ శుక్లా నిన్న యిక్కడ సంపాదకులకు హామీ యిచ్చారు. పత్రికా సంపాదకుల కేంద్ర సలహాసంఘం మొదటి సమావేశంలో మాట్లాడుతూ ఆయన పై హామీ యిచ్చారు.

అత్యవసర పరిస్థితి ప్రకటన తర్వాత పత్రికలు ప్రదర్శించిన నిగ్రహానికి స్వేచ్ఛంద క్రమశిక్షణా పద్ధతికి ఆయన అభినందనలు తెలిపారు.

సెన్సార్‌షిప్ అనేది బాధాకరమైన అవసరమనీ, అయితే యిది తాత్కాలికమేనని, అత్యవసర పరిస్థితి ఎత్తివేయగానే యిదీ పోతుందనీ శ్రీ శుక్లా చెప్పారు.

పాత పద్ధతులు, పరిస్థితులను నివారించే కొత్త వాతావరణం ఏర్పాటు ప్రభుత్వం ఎదుర్కొంటున్న కర్తవ్యమనీ, అందుకు పత్రికల క్రియాశీల సహకారం అవసరమని అన్నారు

భూసేకరణ చట్టం సవరణకు చర్యలు

సమాచారశాఖ అధికారి ప్రకటన

హైదరాబాదు, సెప్టెంబరు 12

హరిజనులు, తదితర పేదవర్గాలకు నివేశనస్థలాలు త్వరితంగా యివ్వడానికి వీలుగా రాష్ట్ర ప్రభుత్వం భూమిసేకరణ చట్టాన్ని సవరించేందుకు చర్యలు తీసుకొంటూంది

ఈ సంవత్సరంలో రు 10 కోట్ల వ్యయంతో పెద్దఎత్తున భూమి సేకరించేందుకు ఒక ప్రతిపాదన కలదని సమాచార ప్రజా సంబంధాలశాఖ అధికారి నేడిక్కడ ఒక పత్రికా ప్రకటనలో తెలియజేశారు

మొత్తం రు 40 85 కోట్లు అవసరమౌతుందని అంచనా వేయబడింది 1975 జూన్ నెలాఖరుకు 1,87 వేల కుటుంబాలకు రు 6 44 కోట్ల ఖర్చుతో 14 వేల ఎకరాల భూమి నివేశన స్థలాలుగా యివ్వబడింది వర్తమాన సంవత్సరంలో రు 2 5 కోట్లు ఇదే కార్యక్రమం కోసం యివ్వబడింది ఈ మొత్తంతో లక్ష కుటుంబాలకు నివేశన స్థలాలు యివ్వబడతాయని ప్రభుత్వం అంచనా వేసింది 50 అంశాల ఆర్థిక కార్యక్రమంక్రింద ఈకార్యక్రమాన్ని త్వరితంగా కొనసాగించేందుకు వీలుగా, రు. 2 5 కోట్లు ప్రత్యేక సహాయం చెయ్యవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరడం జరిగింది.

రాష్ట్ర ప్రభుత్వ విధానంమేరకు, హరిజన కాలనీలలో 25 శాతం నివేశన స్థలాలు వెనుకబడిన తరగతులకు కేటాయించబడ్డాయి సంవత్సరానికి రు, 3500 లకు, నెలవారీగు 100లకు మించని ఆదాయం గల వారికిఅని నివేశనస్థలాలు ఉచితంగా కేటాయించబడతాయి మెట్టభూమి 1 సెంట్లు, మాగాణి 1 సెంట్లు నివేశన స్థలం యివ్వబడుతుంది.

రు. 5 లక్షల ప్రోనోట్లు డాక్యుమెంట్లు స్వాధీనం

విశాఖపట్నం, సెప్టెంబరు 12

అదాయపు పన్ను అధికారులు ఈనెల 10 వ తేదీన 5 గుర్తు ప్రముఖ వడ్డీ వ్యాపారుల నివాసాలపై దాడిచేసి రు. 5 లక్షలు విలువగల లెక్కకు రాని ప్రోనోట్లను, నోట్లను స్వాధీనం చేసి డాక్యుమెంట్లను పట్టివేశారు

ఈ 5 నివాసాలలో ఒక నివాసం నుండి రు. 95 వేల నగదు పట్టివేశారు. మొత్తం 5నివాస భవనాల నుండి రు 1½ లక్షలు విలువగల బంగారం. ఆభరణాలను స్వాధీనం చేసుకున్నట్లు విశాఖపట్నం రేంజ్ ఆదాయపున్న అసిస్టెంట్ కమిషనర్ శ్రీ కె సుబ్బారావు చెప్పారు.

ఈ వడ్డీ వ్యాపారుల యిచ్చిన అక్రమ వర్యలపై విచారణ జరుగుతున్నట్లు ప్రకటించబడింది

ఈ ఏడాది రాష్ట్రంలో 90 లక్షల టన్నుల ఆహారోత్పత్తి

వ్యవసాయమంత్రి శ్రీ చొక్కారావు వెల్లడి

హైదరాబాద్, సెప్టెంబరు 12

ఆంధ్రప్రదేశ్ ఆహారధాన్యాల ఉత్పత్తి 1974-75 లో దాదాపు 99 లక్షల టన్నులుంటుంది.

తుది అంచనాలు వచ్చేసరికి యీ సంఖ్య యింకా పెరగవచ్చునని రాష్ట్ర వ్యవసాయ మంత్రి శ్రీ జె చొక్కారావు నేడిక్కడ చెప్పారు 1973 74 లో రాష్ట్ర ఆహార ధాన్యాల ఉత్పత్తి 87 లక్షల టన్నులుంది ఇందులో బియ్యం ఉత్పత్తి 55 4 లక్షల టన్నులు

ముమ్మర కార్యక్రమంవల్ల రాబోయే బియ్యం ఉత్పత్తి 1973 74 లో 14 లక్షల టన్నులకు సుండి వచ్చే ఏడాది 18 లక్షల టన్నులకు పెరుగుతుంది.

పోచంపాడు కాల్వల మూసివేతకు నిర్ణయం

ఈ ఏడాది డిసెంబర్ మాసాంతంలో పోచంపాడు ప్రాజెక్టు కాల్వలను మూసివేయాలని ప్రభుత్వం నిర్ణయించింది లైనింగ్ కార్యక్రమం చేపట్టేందుకు ఈ నిర్ణయం చేశారు.

లైనింగ్‌వల్ల నీటిపారుదల కాలం చాల తగ్గిపోతుంది కనుక తక్కువ వ్యవధిలో వచ్చే నీటిని పూర్తిగా వినియోగించుకుని సాధ్యమైనంత వంటపండించాలని పోచంపాడు ప్రాజెక్టు ప్రాంత రైతులకు ఆయన విజ్ఞప్తి చేశారు.

గత ఖరీఫ్ సీజన్‌లో రు 50 కోట్ల రుణం

హైదరాబాదు సెప్టెంబరు 12

గత ఖరీఫ్ సీజన్‌లో రాష్ట్రంలో వ్యవసాయదారులకు ఆంధ్రప్రదేశ్ సహకార కేంద్ర బ్యాంకు రు 50 కోట్ల రుణాన్ని మంజూరు చేసింది

ప్రస్తుత రబీ సీజన్‌లో బ్యాంకు రు 10 కోట్ల రుణాన్ని ఇవ్వగలపెట్టిందని బ్యాంక్ వైస్ ఇన్‌ఛార్జి శ్రీ ఏ వాసుదేవరావు చెప్పారు.

ఈ సంవత్సరాంతానికి 100 కోట్ల రేటెడ్ బ్యాంక్ నూతన బ్రాంచీలు తెరవబడతాయని ప్రతి బ్రాంచికి రు 10 వేల సబ్సిడీ నివ్వాలని ఎపెక్స్ బ్యాంకు నిర్ణయించిందని ఆయన చెప్పారు

ప్రస్తుతమున్న 14 వేల గ్రామీణ సహకార రుణ సంఘాలను సమర్థవంతంగా పని చేయించేందుకుగానూ ఈ సంవత్సరంలోనికి 7 వేల లాభదాయకంగా వుండేయూనిట్లుగా పునర్ వ్యవస్థీకరించాలని ఎపెక్స్‌బ్యాంకు నిర్ణయించినట్లు ఆయన తెలిపారు.

మారే సమాజావసరాలకు అనుగుణ్యమైన సవరణలు

రాజ్యాంగ స్వరూప స్వభావాలపై హైద్రాబాద్‌లో రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ అలీఅహ్మద్ ఉద్ఘాటన

హైద్రాబాద్, సెప్టెంబరు 12

మారుతున్న సమాజపు అవసరాలకు, అభివృద్ధి ప్రయోజనాలకుఅనుగుణ్యంగా సవరణలు చేయ వలసిన 'నిర్జీవ పత్రం' రాజ్యాంగం కాదని రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ నిన్న యిక్కడ ఉద్ఘాటించారు

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు బార్ అసోసియేషన్ సభ్యుల సమావేశంలో మాట్లాడుతూ మన రాజ్యాంగ స్వరూపం. మూల సూత్రాలు పరైనవే, కాని సమకాలీన సమాజపు సంక్లిష్ట పరిస్థితి దృష్ట్యా ఆర్థిక నేరాలవంటి వాటిని సాంప్రదాయక న్యాయ పరిపాలన పద్ధతులలో ఎదుర్కొనడం సాధ్యం కాదనీ, అందుకు ప్రెంచి తరహా అడ్మినిస్ట్రేటివ్ లా పద్ధతులను చేపట్టడం బాగుంటుందని ఆయన సూచించారు

భూసంస్కరణల చట్టాలు ఎన్నులు. మరికొన్ని అంశాలకు సంబంధించి ప్రత్యేక ట్రిబ్యునల్స్ ఏర్పాటు ఉచితమని ఆయన పేర్కొన్నారు

జాతీయ ఆరోగ్య సర్వీసు వలెనే సంక్షేమ సమాజంలో న్యాయ సలహా కూడా అవసరమైన వారందరికీ అందుబాటులో వుండాలనీ, ఎక్కువ పాటకు వేలంలో అమ్ముడుపోయే సరుకుగా న్యాయవాదుల ప్రతిభావిశేషాలుండరాదని రాష్ట్రపతి సూచించారు.

న్యాయవృత్తిలో ప్రవేశించిన యువకులకు సీనియర్లు అన్నివిధాల సాయం చేయాలని ఆయన కోరారు.

పేదల కనుకూలంగా అభివృద్ధి విధానం

శ్రీ గుజ్రాల్ ప్రసంగం

హైదరాబాద్, సెప్టెంబరు 11

దారిద్ర్యనిర్మూలన అంటే అభివృద్ధిరేటు పెరుగుదల మాత్రమేకాదని, పంపిణీ, అదాయం, వినిమయంలో అసమానతలను తగ్గించడంకూడా అని కేంద్ర ప్రణాళికాశాఖ స్టేట్ మంత్రి శ్రీ ఐ కె గుజ్రాల్ నేడిక్కడ అన్నారు

ఉస్మానియా యూనివర్సిటీ ఏర్పాటు చేసిన "పన్నులలో అసమానత" అనే అంశంపై గోష్ఠిని ప్రారంభిస్తూ ఆయన పై విధంగా అన్నారు,

పేదలకు అనుకూలంగా అభివృద్ధి విధానంవుండాలి. ప్రస్తుతం అమలులోవున్న పెట్టుబడులుపెట్టి ఉత్పత్తినిచేసే విధానం దినాద్య వర్గాలకు మాత్రమే సరిపడుతుంది. అసంఖ్యాక ప్రజలు వినియోగించే వస్తువులను, ఆహార ఉత్పత్తిని అధికం చేసేవిగా మన ఉత్పత్తి విధానాన్ని సవరించాలి అని ఆయనన్నారు.

సామాజిక న్యాయసాధనకు అభివృద్ధి అవసరమని, అయితే ద్రవ్యోల్బణ పరిమాణంపై అభివృద్ధి క్రమం కలిగించే ప్రభావాన్ని దృష్టిలో పెట్టుకొని దానిని పునర్ వ్యవస్థీకరించవలసి వుంటుందన్నారు

సభకు ఉస్మానియా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ శ్రీ పి. జగన్‌మోహనరెడ్డి అధ్యక్షత వహించారు ప్రొఫెసర్ గౌతమ్‌మాథూర్ ప్రధాన ఉపన్యాసమిచ్చారు

వెంకటేశ్వరుని హుండీలో రు. 80 వేలు

ఒక భక్తునిచే

తిరుపతి, సెప్టెంబరు 1

కేరళకు చెందిన తిరుపతి వెంకటేశ్వరుని భక్తు లొకరు నిన్న దేవాలయం హుండీలో రు 80 వేల విలువగల 8 వంద రూపాయల కట్టలను వేశారు.

ఐరాస జనరల్ అసెంబ్లీ పొడిగింపు

ఐరాస, సెప్టెంబరు 12

వర్తమాన దేశాలకు ఆర్థిక సాయంవల్ల సమగ్రమైన తీర్మానం అమోదించే నిమిత్తం ప్రస్తుతం జరుగుతున్న ప్రత్యేక జనరల్ అసెంబ్లీ సమావేశాన్ని పొడిగించేందుకు నిన్న అంగీకరించిది.

శుక్రవారం ముగియవలసిన ఈ సమావేశం శనివారం లేదా సోమవారం వరకు జరుగుతుందని భావించబడుతోంది.

సాంఘిక దురాచారాల నిర్మూలనకు ఉద్యమం

ప్రధానమంత్రి శ్రీమతి గాంధీ పిలుపు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 11

మద్యపాన నిషేధానికి సాంఘిక దురాచారాల నిర్మూలనకు దేశవ్యాపితంగా బలమైన ఉద్యమాన్ని నిర్మించటం అవసరమని ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధీ నేడు పిలుపిచ్చారు.

ఆచార్య వినోబాభావే 81 వ జన్మదినోత్సవం సందర్భంగా ఏర్పాటుచేయబడిన సభలో ప్రధాని ప్రసంగిస్తూ మద్యపాన నిషేధం దేశంలో లేకపోవటంపట్ల బాధా కోణ్యమని నాయకులు ఎంతో అవేదన చెందుతున్నారని అన్నారు

నాటు సారాను నిరోధించేందుకు మద్యపానంపై నిషేధాన్ని సడలించటం జరిగిందని, అయితే యీ చర్య విఫలమైందని, దానితో పరిస్థితి మరింత క్షీణించిందని అన్నారు.

సాంఘిక దురాచారాలను చట్టాలుమాత్రమే నిర్మూలించలేవని, యిందుకు ప్రజలు సమాయత్తమై ముందుకు రావాలని ప్రధాని విజ్ఞప్తి చేశారు

ఫ్యాక్టరీలు విద్యాసంస్థల సమీపంలో సారాయిదుకాణాలు లేకుండా చూడాలని రాష్ట్రాల ముఖ్యమంత్రులను కోరానని ప్రధాని చెప్పారు.

దేశంలో నూతన క్రమశిక్షణా భావం ఏర్పడిందని ప్రధాని అన్నారు ఆచార్య వినోబాభావే చేస్తోనట్లుగా ఆత్మనిగ్రహం, క్రమశిక్షణను ప్రజలు పాటించినట్లయితే వరకట్నాలు, బాల్య వివాహాలవంటి సాంఘిక దురాచారాలను త్వరలో నిర్మూలించవచ్చునని చెప్పారు.

ఈ విషయంలో ఏమి చేయటానికైన ప్రభుత్వం సిద్ధంగా వుంది అయితే ప్రజలు పాల్గొనవలసిందే ప్రభుత్వ చర్యలు విజయవంతం కావటానికి ప్రధాని అన్నారు.

ప్రపంచవ్యాపితంగా వున్న ప్రస్తుత రాజకీయ సంక్షోభంలో, భారతదేశం అభివృద్ధి, బయటికి కూడా సవాళ్ళు సమస్యలను ఎదుర్కొంటున్నదని అన్నారు.

బూజాపట్టిన పాత సాంప్రదాయాల విషవుకోరల నుండి మహిళలను విముక్తి చేయటానికి "మహిళా శక్తి" అన్న నినాదంతో ఆచార్య వినోబాభావే ఉద్యమాన్ని నడుపుతున్నారని చెప్పారు.

అయన తన అశ్రమంలో ఇందుకోసం ఒక యూనిట్‌ను ఏర్పాటు చేశారు. ఈ యూనిట్‌లోని మహిళలు దేశమంతా పర్యటించి అయన సిద్ధాంతాలను ముఖ్యంగా వరకట్నం నిషేధం, బాల్యవివాహాలను అరికట్టడం భిక్షాటనలను ప్రచారం చేయగిలరని అన్నారు.

బాల్య వివాహాలను ప్రజలు నిరుత్సాహపరచకపోవడంతో నిషేధం వున్నప్పటికి దేశంలో అనేక బాల్య వివాహాలు జరుగుతున్నాయని చెప్పారు.

వేదికపై అసీనులైవున్న కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ డి కె బారువా, ఎ.ఐ.సి.సి ప్రధాన కార్యదర్శి శ్రీమతి పురుషోత్తమ్ కౌశిక్ రవాణాశాఖమంత్రి శ్రీ ఉమాశంకర్ దీక్షిత్‌ల వైపు తిరిగి ప్రధాని మాట్లాడుతూ సాంఘిక దురాచారాల నిర్మూలనకు మద్యపాన నిషేధానికి దేశవ్యాపితంగా బలమైన ఉద్యమాన్ని నడిపే విషయాన్ని గురించి వారు ఆలోచించాలని అన్నారు.

దేశంలో ప్రస్తుతం నెలకొన్న క్రమశిక్షణా వాతావరణం అలాగే కొనసాగేవిధంగా చూడడం అవసరమని అన్నారు.

ప్రపంచంలో అనేకమార్పులు సంభవించాయని, ఈ మార్పులు ప్రమాదాన్ని ఎదుర్కొనటమే దేశంముందున్న పెద్ద సవాలని అన్నారు. అదే సమయంలో పురాతన సాంప్రదాయాలను విలువలను కాపాడుకుంటూనే సమాజాన్ని ఆధునిక సమాజంగా మార్చటం అవసరమని అన్నారు

గ్రామీణ ప్రజల పరిస్థితులను మెరుగుపరచటం అవసరం ఈ కర్తవ్యనిర్వహణలో డాక్టర్లు, ఇంజనీర్లు, అందరూ తమ శక్తివంచనలేకుండా కృషి చేసి సహకరించాలని అన్నారు గ్రామీణ భారతదేశంలో అర్థిక కార్యక్రమంతో పాటు విద్య, ఆరోగ్య పథకాలనుఅమలుపరచినప్పుడే దారిద్ర్యం నిర్మూలింపబడుతుందని అన్నారు

ప్రస్తుత అంతర్జాతీయ మహిళా సంవత్సరంలో మహిళా సంక్షేమంపై అనేక పథకాలు గురించి మాట్లాడటం జరుగుతున్నదని అయితే వాటిలో ఎన్ని అమలు చేయబడ్డాయో తనకు తెలియటంలేదని ఎద్దాని అన్నారు

అనంతరం కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ డి కె. బారువా మాట్లాడుతూ ఆచార్య వినోబాభావే ప్రారంభించిన భూదాన యజ్ఞమం ఒకటి కాలేదని, దేశంలో ఆ ఉద్యమానికి ఇటీవలి పునాదులు ఏర్పడాయని అన్నారు ప్రధాని మంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ 21 అంశాల ఆర్థిక కార్యక్రమంతో యీ ఉద్యమం పునః జీవింపబడిందని అన్నారు

ఐఎఎస్ ఆఫీసర్ సిన్హాచే నిర్బంధ పదవీ విరమణ

హైదరాబాద్, సెప్టెంబరు 11

ప్రజా ప్రయోజనాల దృష్ట్యా రివ్యూ బోర్డు సభ్యులు శ్రీ ఎస్ కె సిన్హా (ఐ ఎ. ఎస్)ను నిర్బంధంగా పదవీ విరమణ చేయించినట్లు అధికారవర్గాల్లో నేడిక్కడ తెలియచేస్తున్నారు.

శ్రీ సిన్హా నిర్బంధ పదవీ విరమణకు సంబంధించి కేంద్రం అనుమతిని పొందడం జరిగింది

నిర్బంధ పదవీ విరమణ చేయించుటకు రాష్ట్రప్రభుత్వం కేంద్రం అనుమతితో పంపిన ఐ.ఎ.ఎస్, ఐ.పి.ఎస్. అధికారుల జాబితాలో శ్రీ సిన్హాపేరు అయితే కేంద్రం ఇంతవరకు శ్రీ సిన్హా పేరును మాత్రమే ఆమోదించింది.

ఆయన 25 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేశారు. 58 సంవత్సరాల రిటైర్‌మెంటు వయస్సుకు ఇంకా 2, 3 సంవత్సరాలు మాత్రమే వున్నాయి

అఖిలభారత సర్వీస్ నిబంధనల మేరకు రిటైర్‌మెంటు చేయనున్న అధికారికి 3 నెలల నోటీసు యివ్వాల్సివుంది

కేంద్ర ప్రభుత్వ ఉత్తర్వు నేడు ఆయనకు అందజేయబడింది రేపటినుండి 3నెలల నోటీసుమీద ఆయన వెళ్ళిపోతున్నారు.

నెల రోజుల్లో ఏరివేత కార్యక్రమం పూర్తి

అనీతిపరులైన, అసమర్థులైన ఉద్యోగుల ఏరివేత కార్యక్రమం నెలరోజులో పూర్తిచేయబడుతుందని ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు నేడిక్కడ పత్రికా విలేకరులకు తెల్పారు.

ఎన్.జి.ఓ లు జాబితా కూడా సిద్ధం చేయబడుతున్నదని ఆయన తెల్పారు.

జిల్లాస్థాయిలో జిల్లాకలెక్టర్, ప్రభుత్వ ప్రధానకార్యదర్శిచే నియమింపబడిన ఇద్దరు పొరుగుజిల్లాల కలెక్టర్లతో ఏర్పాటు చేయబడిన పరిశీలన కమిటీ నిర్బంధంగా రిటైర్ చేయాల్సిన ఉద్యోగుల విషయంలో నిర్ణయం చేస్తుందని ఆయన తెలిపారు.

తిరుపతి దేవస్థానం, విద్యుత్‌బోర్డు ఇతర సంస్థలుకూడా ఈ ఏరివేత కార్యక్రమాన్ని ప్రారంభించాయని తెలిపారు.

కుటుంబనియంత్రణ ఆపరేషన్‌కు రు. 500 రుణం

హైదరాబాద్, సెప్టెంబరు 11

కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయించుకునేందుకు కార్పొరేషన్ ఉద్యోగులను ప్రోత్సహించే నిమిత్తం హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ కొత్త ఎత్తుగడను ప్రవేశపెట్టింది. "మీరు కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయించుకొండి, మీ రుణాలను తీర్చటానికి రు 500 ల రుణం మేము యిస్తాం" యిది ఎత్తుగడ సారాంశం.

ఇందుకోసం స్టేట్ బ్యాంక్‌నుండి రుణాలను షీ దినట్లు కార్పొరేషన్ ఒక ప్రకటనలో తెలిపింది

గతనెలలో 80 మంది ఉద్యోగులు వాసెక్టమీ ఆపరేషన్లు చేయించుకున్నారు

ఏకాంత వాసంనుండి బయట పడండి

మహిళలకు శ్రీమతి అబిదా అహ్మద్ విజ్ఞప్తి

హైదరాబాద్, సెప్టెంబరు 11

ఏకాంతవాసం నుండి బయటపడి సాంఘిక సమస్యల పరిష్కారంలో చురుకుగా పాల్గొన వలసిందిగా శ్రీమతి అబిదా అహ్మద్ మహిళలకు విజ్ఞప్తి చేశారు.

వూల్టిగా మహిళలు నిర్వహించే 'తృప్తి' సహకార సూపర్ మార్కెట్‌ను ప్రారంభిస్తూ ద్రవ్యోల్బణం అరికట్టడంలో సహకార సంఘాలు ప్రముఖపాత్ర వహించాలని ఆమె అన్నారు.

ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు అతిథులకు స్వాగతం పలకగా 20 అంశాల ఆర్థిక కార్యక్రమం క్రింద రాష్ట్రంలోని పేద ప్రాంతాలలో 11 మహిళా సూపర్ బజార్‌లను నెలకొల్పాలని తలపెట్టబడిందని ఇందులో 5 నగరంలో అప్పటికే తెరవబడినవని తెలిపారు

మిగిలిన వాటిని జిల్లాలలో అతిత్వరలో ఏర్పాటు చేయటం జరుగుతుందన్నారు.

యమునా వదికి వరదలు

లక్నో, సెప్టెంబరు 11

యమునానది వరద నీరు అలీఘర్ జిల్లా కైర్ తహసీల్‌లోని 12 గ్రామాలలోకి ప్రవేశించటంతో మిగతా ప్రాంతాలతో ఆ గ్రామాలకు సంబంధాలు లేకుండా పోయాయి

వరదలకు గురైన ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించటం జరుగుతున్నది ఇటీవల వుండగా గంగానది నీటిమట్టం పెరగడం ప్రారంభమైంది. గంటకు మూడు సెంటీమీటర్ల చొప్పున గంగ నీటిమట్టం పెరుగుతున్నది. గగ్గానది నీటిమట్టం కూడా ప్రమాద స్థాయిని అధిగమించి వుంది

గ్రామీణ బ్యాంకులకు ప్రపంచబ్యాంకు సాయం

ఆర్థిక మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం వెల్లడి

మద్రాసు, సెప్టెంబరు 11

దేశంలో ఏర్పాటు చేయనున్న గ్రామీణ బ్యాంకులకు ప్రపంచ బ్యాంకు సహాయం అందే అవకాశాలు వున్నాయని ఆర్థిక మంత్రి శ్రీ సి సుబ్రహ్మణ్యం నేడిక్కడ తెలియచేశారు ఈ బ్యాంకులను ఏర్పాటు చేయటానికి భారతప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల ప్రపంచ బ్యాంకు హర్షం వెల్లడించిందని అన్నారు

పత్రికా విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ ఈ సంవత్సరం భారతదేశానికి ప్రపంచ బ్యాంకు సహాయం మరో 10 కోట్ల డాలర్లు పెరగవచ్చునని అన్నారు 85 కోట్ల డాలర్లు సహాయం చేయటానికి ప్రపంచ బ్యాంకు హామీ యిచ్చివుందని చెప్పారు

ఈ మొత్తాన్ని వ్యవసాయం, విద్యుత్ రవాణా, రేవులు తదితర రంగాలకు కేటాయిస్తామని అన్నారు.

భారతదేశానికి అందజేసే రుణాలను ప్రాజెక్టు సహాయంక్రింద పరిగణించాలని భారత్ చేసిన విజ్ఞప్తిని ప్రపంచబ్యాంకు అంగీకరించిందని చెప్పారు.

దేశంలో వ్యవసాయ అభివృద్ధిని గురించి యీ సంవత్సరారంభంలో ప్రపంచబ్యాంకు నిపుణుల బృందం అందనా వేసిందని మన కృషి సమర్థవంతంగా వున్నట్లు బ్యాంకు అభిప్రాయపడిందని అన్నారు.

అహారపదార్థాలు, నూనె, ఎరువుల దిగుమతులను తగ్గించటానికి స్వయంసమృద్ధిని సాధించేందుకు కృషి చేయాలని భారతదేశం కోరుతుందని అన్నారు ఎగుమతులవల్ల వచ్చే మొత్తంలో 40 శాతం వాటి దిగుమతికి ఖర్చుచేస్తున్నామని చెప్పారు.

అనేక దేశాలు ద్రవ్యోల్బణతో సతమతమౌతుండగా, భారతదేశం ద్రవ్యోల్బణాన్ని నిరోధించగలిగిందని చెప్పారు ఎగుమతులు 28 శాతం పెరిగాయని చెప్పారు.

మలేరియా వ్యాప్తిపట్ల ఆరోగ్యశాఖ ఆందోళన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 11

దేశంలో పిడ్డ ఎత్తున తిరిగి మలేరియా వ్యాధి వ్యాప్తి చెందడ ఎట్ల కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి డా॥ కరణ్‌సింగ్ నిన్న ఆందోళన ప్రకటించారు తనమంత్రిత్వశాఖకుచెందిన పార్లమెంటరీ సంప్రదింపుల సలహా సంఘ సమావేశంలో మాట్లాడుతూ ఈ దశలోనే దీన్ని నిరోధించకపోతే త్వరిత మరింత ప్రమాదకర పరిస్థితులు ఏర్పడ వచ్చునని ఆయన అన్నారు.

ఆరోగ్య, కుటుంబ నియంత్రణ పథకాలకు ప్రాధాన్యత యిచ్చినట్లయితే మలేరియాతో సహా యితర అనేక సాంక్రామిక వ్యాధుల నివారణ సులభతర మవుతుందని డా॥ సింగ్ చెప్పారు.

తక్షణమే అంధత్వం కుష్టు నివారణకై దేశవ్యాప్త కార్యక్రమాలను చేపట్టనున్నట్లు ఆయన తెలియచేశారు.

అత్యధిక ప్రాధాన్యతపై డిక్లరేషన్ల పరిశీలన

భూసంస్కరణల చట్టం అమలుపై కేంద్రానికి రాష్ట్రప్రభుత్వ సమాచారం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 11

భూసంస్కరణల చట్టంక్రింద ఆంధ్రప్రదేశ్‌లో వచ్చిన 4.16 లక్షల డిక్లరేషన్‌ల పరిశీలనను అత్యధిక ప్రాధాన్యత ప్రాతిపదికపై చేపట్టటం జరిగిందని రాష్ట్రం నుండి వచ్చిన తాజా సమాచారం తెలుపుతున్నది.

ఇందుకొరకు పరిపాలనాయంత్రాంగాన్ని పటిష్టపరచటం చేయటం జరిగింది.

భూమిలేని వ్యవసాయ కార్మికులకు ఇండ్లస్థలాల కేటాయింపు పథకం కార్యక్రమం త్వరితంగా పూర్తిచేసేందుకు ఒక్కొక్క గ్రామ సర్వే చేపట్టారు.

కేంద్రప్రభుత్వం జారీచేసిన అదేశిక సూత్రాలకు అనుగుణంగా రాష్ట్రమంతటా ఇండ్లస్థలాల యాజమాన్య హక్కులను కలగించే దుకుగాను రాష్ట్రప్రభుత్వం చట్టబద్ధ చర్యలు తీసుకోవటం ప్రారంభించింది. కొత్త చట్టంలోని ప్రొవిజన్ల ప్రకారం తమకు చెందని భూములలో ఇండ్లు వేసుకుని వున్న పూరిగుడిసెల వారందరికి నామమాత్రం చెల్లింపుపై యాజమాన్య హక్కులు కలిగించటం జరుగుతుంది. ఈ చట్టం అమలులో ఏర్పడే వివాదాలలో కోర్టులు తలదూర్చకుండా చేయటం జరిగింది.

హక్కులు రికార్డులను సవరించే కొత్త చట్టం తీసుకువలాలని కూడా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భావిస్తున్నది

వర్ణ వివక్షత రద్దుకై బ్రిటిష్ ప్రభుత్వ చర్యలు

లండన్ సెప్టెంబరు 11

ఉద్యోగాలు, గృహ వసతి, విద్యా సంస్థలు. యితర రంగాలలో ఏరూపంలో నైనా కొనసాగుతున్న వర్ణ వివక్షతను నిర్మూలించేందుకు బ్రిటన్‌లో కఠినతరమైన చట్టాలను రూపొందించాలని ప్రభుత్వం ప్రతిపాదించింది

ఈ చట్టాలకు సంబంధించి ముందుగా ప్రకటించిన విధానపత్రంలో ఈ విషయంలో చట్టాలను ఉల్లంఘిస్తునవారిపై యిప్పటి కన్నా తీవ్రచర్యలు తీసుకొనే అధికారాలు ప్రభుత్వాధికార్లకు సంక్రమిస్తాయి

ప్రస్తుతం వున్నట్లువివక్షతకు గురైనవారు అందుకై ఏర్పాటైన ప్రత్యేక బోర్డుకేగాక నేరుగా కోర్టులకు వెళ్ళేందుకు కొత్త చట్టంలో అవకాశం కల్పించబడింది.

అగ్నేయ రైల్వేలో 70 మందిపై చర్యలు

విశాఖపట్నం, సెప్టెంబరు 11

అత్యవసర పరిస్థితి విధించిన అనంతరం అగ్నేయ రైల్వేలో రైల్వే భద్రతాదళానికి చెందిన 27 మందితోసహా మొత్తం 70 మందిపై చర్యలు తీసుకున్నట్లు జోనల్ సీనియర్ డిప్యూటీ జనరల్ మేనేజర్ శ్రీ జి. పి. లాహిరి తెలిపారు.

నిర్బంధిగా రిటైర్ చేయతలపెట్టిన అధికారుల కేసులను రైల్వేబోర్డు సమీక్షిస్తున్నదని ఆయన చెప్పారు

అత్యవసర పరిస్థితి విధించాక వస్తువులతాలా ఆదాయం 10 శాతం, ప్రయాణికుల నుండి ఆదాయం 30 శాతం పెరిగిందన్నారు.

వాల్టేరు డివిజన్‌లో ఈ మధ్యనే రైళ్ళు సూటికి నూరు శాతం సరైన వేళకు నడుస్తున్నాయని ఆయన తెలిపారు.

ప్రధానమంత్రితో భూటాన్ రాజు చర్చలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 11

ప్రస్తుతం మన దేశంలో పర్యటిస్తున్న భూటాన్ రాజు జిగ్మే వాంగ్‌చుక్ రాష్ట్రపతి భవన్‌లో నేడు ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధీతో రెండు దేశాలకు ఆసక్తి దాయకమైన అనేక అంశాలపై చర్చలు జరిపారు

సదరు అంశాలకు మంత్రి శ్రీ వై. బి. చావన్ జిగ్మే వాంగ్‌చుక్ గౌరవార్థం నేటి రాత్రి విందు చేశారు

ప్రత్యక్ష పన్నుల కేంద్ర బోర్డులో ప్రత్యేక విభాగం

న్యూఢిల్లీ, సెప్టెంబరు, 11

ఆదాయపు పన్ను చెల్లింపుదారులు కోర్కెలను పరిష్కరించేందుకు ప్రత్యక్ష పన్నుల కేంద్ర బోర్డు ఒక ప్రత్యేక విభాగాన్ని నెలకొల్పింది

ప్రత్యక్ష పన్నుల కేంద్ర బోర్డు కార్యదర్శి ఈ విభాగానికి అధ్యక్షులుగా వుంటారు.

రైతుసంఘ కార్యవర్గ సమావేశం

యీనెల 20 వ తేదీన

హైదరాబాదు, సెప్టెంబర్ 12

రాష్ట్ర రైతుసంఘ కార్యవర్గ సమావేశం యీనెల 20 వ తేదీ ఉదయం 10 గంటలకు హైదరాబాదులోని రాష్ట్ర కార్యాలయంలో ప్రారంభమవుతుంది 21 వ తేదీన కూడా కొనసాగుతుంది ఈ సమావేశంలో అఖిలభారత రైతుసంఘ అధ్యక్షులు డాక్టర్ జి. ఎ అహ్మద్ పాల్గొంటున్నారు

కార్యవర్గ సభ్యులు. అహ్వానితులు పకాలంలో తప్పక హాజరుకావలసిందిగా ప్రధాన కార్యదర్శి శ్రీ సి. హెచ్ రాజేశ్వరరావు కోరుతున్నారు

100 గ్రామాలకు వైద్యులనియామకం

హైదరాబాద్ సెప్టెంబరు 12

వైద్యసౌకర్యాలు సరిగాలేని గ్రామీణ ప్రాంతాలలో ఆనరరీయం ప్రాతిపదికగా ఏడాదివాటు వందమంది ఆనరరీ రూరల్ మెడికల్ ఆఫీసర్లను (ఆర్ఎంఓ) ప్రాయోగికంగా నియమించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.

హైదరాబాద్‌వద్ద ఎయిర్‌లైన్స్ యూనివర్శిటీ ఏర్పాటు అవకాశం

ఎయిర్ చీఫ్ మార్షల్ పి సి. లాల్ వెల్లడి

హైదరాబాద్, సెప్టెంబరు 11

ఇండియన్ ఎయిర్ లైన్స్ అన్ని బ్రాంచీల శిక్షణ అవసరాలను తీర్చేనిమిత్తం హైదరాబాద్ వద్ద ఏయిర్ లైన్స్ యూనివర్శిటీని ఏర్పరచే అవకాశాలు వున్నట్లు ఎయిర్ లైన్స్ చైర్మన్ ఎయిర్ చీఫ్ మార్షల్ పి.సి. లాల్ నేడిక్కడ తెలియ చేశారు.

కీ॥శే॥ మోహన్‌కుమారమంగళం ఎయిర్ లైన్స్ అధ్యక్షులుగా వున్నప్పుడు ఇందుకు సంబంధించి సమగ్రపథకాన్ని రూపొందించడం జరిగిందన్నారు. ఈ పథకం క్రింద అపరేషనల్, ఇంజనీరింగ్, అర్థికపరమైన వివిధరకాల బోధన పుద్యోగాలలో శిక్షణ యిచ్చేందుకు సంస్థను ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు.

కమర్షియల్ ట్రైనింగ్ కళాశాలలో జూనియర్ మేనేజ్మెంట్ శిక్షణా కోర్సులకు అయన ప్రారంభోత్సవం చేస్తూ పై విధంగా తెలియజేశారు.

డిపార్ట్‌మెంటల్ పద్ధతులలో ఎయిర్ లైన్స్ కార్యాలయాలపని విధానంలో మార్పు తీసుకరావాలని అన్నారు. ప్రయాణీకులకు తొందరగా అన్ని సౌకర్యాలను కల్పించడం కార్యాలయాల ప్రధాన కర్తవ్యంగా వుండాలని అన్నారు

కమర్షియల్ డిపార్టుమెంటులో వస్తువుల రవాణాకు సంబంధించి అన్ని హంగులు గల కార్గో డివిజన్‌నుఏర్పాటుచేయటంసంకల్పించినట్లు తెలిపారు.

చేనేత కార్మికులకు కనీస వేతన రేట్లు

హైదరాబాద్, సెప్టెంబరు 12

చేనేత కార్మికుల వేతనరేట్లు వచ్చే రెండు రోజులలో ప్రకటించటం జరుగుతుందని రాష్ట్ర కార్మికమంత్రి శ్రీ టి అంజయ్య నేడు తెలంగాణా చేనేతకార్మికుల సమాఖ్యకు హామీ యిచ్చారు

సమాఖ్య అధ్యక్షులు శ్రీ డి. వెంకటేశం నాయకత్వాన ఒక ప్రతినిధివర్గం కార్మిక మంత్రిని కలుసుకొని చేనేత కార్మికులకు కనీస వేతన చట్టాన్ని అమలు పరచవలసిందిగా విజ్ఞప్తిచేసింది

చేనేత పరిశ్రమలో కనీస వేతనచట్టాన్ని అమలుపరచటంపై రాష్ట్రస్థాయి స్టాండింగ్ కౌన్సిల్ ప్రథమ సమావేశం సెప్టెంబరు 26 న జరుగుతుందని శ్రీ వెంకటేశం ఒక పత్రికాప్రకటనలో తెలియచేశారు

వ్యవసాయ కార్మికుల వేతనాల హెచ్చింపుకై రాష్ట్రప్రభుత్వాల చర్యలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 11

వేతనాలు పునర్నిర్ణయించవలసిందిగా కేంద్ర ప్రభుత్వం జారీచేసిన ఆ దేశం మేరకు వ్యవసాయ కార్మికులకు సంబంధించి ప్రభుత్వం దేశంలో కల్లా ఎక్కువ వేతనాలు నిర్ణయించినట్లు అధికారవర్గాలు తెలియజేశాయి.

పంజాబులో వ్యవసాయ కార్మికుల వేతనాలు రు. 6.70 నుండి రు 7.70 మధ్య నిర్ణయించి బడ్డాయి. పశ్చిమ బెంగాల్‌లో రు. 7.25 నిర్ణయించిన దృష్యా, తర్వాత స్థానం లభిస్తుంది. హర్యానా ప్రభుత్వం రు 6/- లు నిర్ణయించింది

ఇటీవల జరిగిన రాష్ట్ర కార్మిక మంత్రుల సమావేశం కేంద్ర ప్రభుత్వ ఆదేశాన్ని అనుసరించింది. వ్యవసాయ కార్మికుల వేతనాలు తక్కువగా వున్న రాష్ట్రాలను ఆగస్టు 15వ తేదీనాటికి హెచ్చిస్తూ పునర్నిర్ణయించవలసిందిగా కేంద్ర ప్రభుత్వ ఆదేశంలో విజ్ఞప్తి చేసింది.

కార్మిక మంత్రిత్వశాఖకు అందిన సమాచారం మేరకు, ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్ మేఘాలయ, ఒరిస్సా ఉత్తరప్రదేశ్, త్రిపుర, ఢిల్లీ, గోవా, డియ్యూ - డామన్ వగైరా కేంద్రపాలితప్రాంతాల వ్యవసాయ కార్మికుల వేతనాలను హెచ్చిస్తూ యివివరకే ప్రకటనలు చేశాయి.

కేరళ, తమిళనాడు వేతనాల నిర్ణయం కోసం ప్రత్యేక చట్టాలను అమోదించాయి. పంజాబు, రాజస్థాన్ వ్యవసాయ కార్మికుల వేతనాలను యిదివరకే పునర్నిర్ణయించాయి.

కేంద్రప్రభుత్వం తన ఎరిటిలో వున్న వ్యవసాయ కార్మికులకు వేతనాలను పునర్నిర్ణయించాలని నిర్ణయించింది. ఆ వేతనాలు రు. 4.45 నుండి రు. 6.50 మధ్య వుంటాయి.

వివిధ రాష్ట్రాలలో వ్యవసాయ కార్మికుల కనీస వేతన పరిస్థితి క్రింది విధంగా వుంది.

ఆంధ్రప్రదేశ్‌లో గత సంవత్సరం అమలులోకి వచ్చిన ప్రస్తుత వేతన రేట్లు మగ కార్మికునికి రోజుకి రు 2.25 నుండి రు. 3.00 ల వరకు, స్త్రీ కార్మికులకు రోజుకు రు. 2.25 లు అయా మండలాల వారీగా, వారు చేసే పనులను బట్టి యివ్వబడుతున్నాయి. అయితే యిప్పుడు ఆ రేట్లను రోజుకు రు. 3.00 నుండి రు. 4.00 ల వరకు హెచ్చించాలని రాష్ట్ర ప్రభుత్వం వాంఛిస్తోంది

అస్సాంలో రోజుకి ఒకపూట భోజనంతో రు. 4.50 నుండి రు 5.50 వరకు, భోజనం లేకుండా రు 6.00 లు నిర్ణయించబడింది.

1974 అక్టోబరు నుండి అస్సాం రాష్ట్రంలో పై వేతనాలు అమలులో వున్నాయి.

బీహారులో కనీస వేతనాలు ధాన్యం రూపంలో నిర్ణయించబడ్డాయి. 195 బీహారు కనీస వేతన నిబంధనల మేరకు ఆ యా ప్రాంతాలనుబట్టి కనీసవేతనం రు. 4.00లు అల్పాహారం పెట్టి యివ్వవలసి వుంది. కాని ఆ వేతనాలు 1974 నుండి అమలు జరుగుతున్నాయి.

గుజరాత్‌లో రోజువారీ కనీసవేతనం రు 3.00 లుగా 1972 లో నిర్ణయించబడింది. ఇప్పుడు ఆ వేతనాన్ని పునర్నిర్ణయించనాలని ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది

హర్యానాలో ప్రస్తుత వేతనరేట్లు భోజనంతో రు. 4.50 లు, భోజనం లేకుండా రు. 6.00 లు యివ్వాలని 1974 లో నిర్ణయించబడింది. ప్రస్తుత కనీస వేతనాలను పునర్నిర్ణయించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఒక కమిటీని నియమించాలని వాంఛిస్తోంది.

హిమాచల్ ప్రదేశ్‌లో 1974 లో వేతనాలు పునర్నిర్ణయించ బడ్డాయి. అక్కడి రోజువారీ వేతనం రు. 4.25 లు, నెలవారీ వేతనం రు. 127.50 చొప్పున నిర్ణయించబడ్డాయి.

కర్ణాటక రాష్ట్రంలో రు. 2.50 రు. 4.30 మధ్య వేతనాలు యివ్వబడుతున్నాయి. ఆ వేతనాలు అయా భూముల రకాలు, పని తరహాలనుబట్టి మారుతుంటాయి రాష్ట్రప్రభుత్వం 1975 అక్టోబరు 2 నుండి వారి వేతనాలను 30 శాతం పెంచుతూ ఒక ప్రకటన దునింది

కేరళలో మగ కార్మికునికి రు. 4.50, స్త్రీ కార్మికులకు రు 3.00 చొప్పున 1973 జులై నుండి యివ్వబడుతున్నాయి వ్యవసాయ కార్మికులకు కనీస వేతనాలు చెల్లించవలసిందిగా ఆదేశిస్తూ ప్రత్యేకచట్టం చేసినట్లు తెలుస్తోంది

మధ్యప్రదేశ్‌లో రు. 1.50 నుండి రు 2.20 మధ్య ఆయా మండలాలనుబట్టి 1974 ఫిబ్రవరి నుండి అమలు జరుగుతున్నాయి. ఆ వేతనాలను రు. 2.75 నుండి రు 4.00 వరకు పెంచుతూ ప్రభుత్వం చట్టాన్ని ప్రతిపాదించబోతోంది.

మహారాష్ట్రలో 1974 లో పునర్నిర్ణయించబడిన వేతనాల మేరకు రు 3.00 నుండి రు. 4.50 వరకు యివ్వబడుతున్నాయి

మణిపూర్‌లో వివిధ ప్రాంతాలనుబట్టి రోజువారీ వేతనాలు రు 4.00 నుంచి రు 4.50 వరకు అమలు జరుగుతున్నాయి.

మేఘాలయలో ఒక పూట భోజనంతో రు. 4.50 నుండి రు. 5.00 వరకు నిర్ణయించాలని ప్రభుత్వం యోచిస్తోంది ప్రస్తుతం పురుషులకు రు. 4.00 నుండి రు 5.00 ల వరకు, స్త్రీలకు రు. 3.25 నుండి రు. 4.50 వరకు యివ్వబడుతున్నాయి.

నాగాలాండ్‌లో యింతవరకు కనీస వేతనాలు నిర్ణయించబడలేదు కాని ప్రస్తుతం రోజువారీ వేతనం రు. 8.00 ల నుండి రు. 10.00 వరకు యివ్వబడుతోంది.

ఒరిస్సాలో ప్రస్తుతం రు. 3.00 లు యివ్వబడుతోంది దాన్ని రు 4.00 లకు పెంచాలని ప్రభుత్వం యోచిస్తోంది.

పంజాబులో భోజనంతో రోజుకి రు 4.65 నుండి రు. 5.25 వరకు యివ్వవలసిందిగా యీ సంవత్సరం జూలైలో నిర్ణయించబడింది. అయితే ఆ మొత్తాన్ని భోజనం లేకుండా రు 7.70 లు రోజువారీ వేతనం యివ్వవలసిందిగా నిర్ణయించింది

రాజస్థాన్‌లో యీ సంవత్సరం జనవరిలో కనీసవేతనాలు నిర్ణయించబడ్డాయి అయా ప్రాంతాలను బట్టి రోజుకి రు. 4.25 నుండి రు. 6.00 ల వరకు కనీస వేతనం నిర్ణయించింది.

తమిళనాడులో మగ కార్మికునికి రు 3.00 లు, స్త్రీ కార్మికులకు రు 1.75 లుచొప్పున ప్రభుత్వం కనీస కూలీ నిర్ణయించింది. అయితే ఆ వేతనాల పునర్నిర్ణయం కోసం ఒక కమిటీని నియమించింది.

త్రిపురలో కనీస వేతనం రు. 2.00లు నిర్ణయించినా, అంతకంటే ఎక్కువ వేతనాలే అభిస్తున్నాయి మగ కార్మికులకు రు. 3.00 నుండి రు 4.00 వరకు, స్త్రీ కార్మికులకు రు 2.50 నుండి రు 3.00 వరకు అభిస్తున్నాయి ప్రభుత్వం వేతనాల పునర్నిర్ణయం విషయమై ఆలోచిస్తోంది

ఉత్తరప్రదేశ్‌లో ప్రస్తుతం రు. 3.00లు నుండి రు 4.50 వరకు కనీస వేతనాలు ప్రభుత్వం నిర్ణయించింది

బీహార్‌లో రు. 1.50 నుండి రు 2.25 మధ్య ఆయా మండలాలనుబట్టి 1974 ఫిబ్రవరి నుండి అమలు జరుగుతున్నాయి. ఆ వేతనాలను రు. 2.75 నుండి రు 4.00 వరకు పెంచుతూ ప్రభుత్వం చట్టాన్ని ప్రతిపాదించబోతోంది.

మధ్యప్రదేశ్‌లో రు. 1.50 నుండి రు 2.20 మధ్య ఆయా మండలాలనుబట్టి 1974 ఫిబ్రవరి నుండి అమలు జరుగుతున్నాయి. ఆ వేతనాలను రు. 2.75 నుండి రు 4.00 వరకు పెంచుతూ ప్రభుత్వం చట్టాన్ని ప్రతిపాదించబోతోంది.

మహారాష్ట్రలో 1974 లో పునర్నిర్ణయించబడిన వేతనాల మేరకు రు 3.00 నుండి రు. 4.50 వరకు యివ్వబడుతున్నాయి

మణిపూర్‌లో వివిధ ప్రాంతాలనుబట్టి రోజువారీ వేతనాలు రు 4.00 నుంచి రు 4.50 వరకు అమలు జరుగుతున్నాయి.

మేఘాలయలో ఒక పూట భోజనంతో రు. 4.50 నుండి రు. 5.00 వరకు నిర్ణయించాలని ప్రభుత్వం

తెలుగు ప్రజల సాంస్కృతిక వికాసానికి రాజారావు సేవలు

విజయనగరం సభలో శ్రీ మిక్కిలినేని ప్రభృతుల జోహార్లు

(విశాలాంధ్ర ఫిలేకరి)

విజయనగరం, సెప్టెంబరు 11 ప్రజానాట్యమండలి నిర్మాత డాక్టర్ రాజారావు స్మారకోత్సవాల ముగింపు సందర్భంగా మొన్న యిక్కడి ప్రజానాట్య మండలి సభ్యులు, ప్రముఖ సినీనటులు, అనాటి ప్రజానాట్యమండలి ముఖ్యులతో ఒక రోజున శ్రీ మిక్కిలినేని రాధాకృష్ణమూర్తి కాను నివ్వహించిన తెలుగు సంస్కృతికి, ఫాసిస్టు వ్యతిరేక పోరాటానికి రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో అయన ప్రజలకు చేసిన సేవలను స్మరించారు.

ఆ రోజులలో ప్రజానాట్యమండలి ప్రజలను ఏకీభవించి చైతన్యవంతులను చేసింది. రాజకీయ ఎత్తుగడలను ఏ విధంగా ప్రజలకు తెలిపిందో అయన వివరించారు.

చివరిరోజు ఉత్సవాలకు లైన్స్ క్లబ్ అధ్యక్షులు శ్రీ ఐ. గోపాలరావు అధ్యక్షత వహించారు.

ప్రజా కళాకారుడు, ప్రజల డాక్టర్ అయిన శ్రీ రాజారావుతో తనకు గల సన్నిహిత సంబంధాలను శ్రీ మిక్కిలినేని వివరించారు.

శ్రీ రాజారావు సహ విద్యార్థి అయిన విజయనగరంకు చెందిన డాక్టర్ ప్రసాదరావు ప్రసంగిస్తూ చైనా విద్యార్థిగా వుండే రోజుల్లో శ్రీ రాజారావు ధైర్యసాహసాలను వివరించారు. నాజీవిధ్వంసకాండలో డాక్టర్ రాజారావు పాత్ర, నేతాజీ సుభాస్ చంద్రబోసుకు అయన యిచ్చిన మద్దతు, తరువాత కమ్యూనిస్టు నాయకులు శ్రీ దాంగే, శ్రీ సుందరయ్యలకు అయన యిచ్చిన మద్దతును వివరించారు.

శ్రీ జువ్వాది రామారావుగారు ప్రసంగించారు.

చిత్రపటావిష్కరణ

డాక్టర్ రాజారావు చిత్రపటాన్ని శ్రీ మిక్కిలినేని ఆవిష్కరించారు.

సభాధ్యక్షుడు శ్రీ గోపాలరావు తుది పలుకులు పలుకుతూ విజయనగరంలో శాశ్వత కళా మందిరం అవశ్యకతను వివరించారు. కళా మందిరం భవన నిర్మాణానికి అయన బచ్చుకంగా లక్ష రూపాయల విరాళాన్ని ప్రకటించారు. దీనితో సభ సర్వజన సంతోషంగా అయన కృతజ్ఞతను చేశారు

వెంటనే ప్రజానాట్యమండలి అభ్యుదయ

మిక్కిలినేని సంతాపం

విజయవాడ, సెప్టెంబరు 12

ప్రకటన శ్రీ సుందర సత్యనారాయణ మృతికి ప్రముఖ చలనచిత్ర నటుడు శ్రీ మిక్కిలినేని రాధాకృష్ణమూర్తి ప్రగాఢ సంతాపాన్ని తెలియచేశారు.

అభ్యుదయ రచయితల సంఘానికి, ఆంధ్ర ప్రజానాట్యమండలికి అయన మృతి తీరనిలోటు కలిగించిందని అన్నారు.

స్వాతంత్ర్య పోరాటంలో సాగిన లాఠీ దెబ్బలు తిని, చెరసాల జీవితాన్ని అనుభవించి, అదే రైతుబిడ్డగా నిరాడంబరుడై, తాను పడుపుతూ ఎల్లప్రజల అభిమానం పంచుకొన్న మహాకవి యిడు.

ప్రజల మహాకవి, ప్రజా నాటకకర్త, ప్రజా కళాకారుడు ప్రజాకవి శ్రీ సుందర ఆంధ్రదేశ వున్నంతవరకు అమరుడు అని అన్నారు

శ్రీ సుంకర కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ అయన కుటుంబ హార్దిక అర్చించారు

విజయనగరం ప్రజా నాట్యమండలి సంతాపం

శ్రీ సుంకర వ్యక్తిక విజయనగరం ప్రజా నాట్యమండలి ప్రధాన కార్యదర్శి శ్రీ మొకర అప్పారావు సంతాపాన్ని తెలియ చేశారు.

కృష్ణాజిల్లా యువజన సమాఖ్య సంతాపం

ప్రకటన శ్రీ సుంకర సత్యనారాయణ మృతికి కృష్ణాజిల్లా యువజన సమాఖ్య ఒక ప్రకటనలో ప్రగాఢ సంతాపాన్ని తెలియ చేసింది

యువజనులలో దేశభక్తి ప్రకటన ప్రదానాల వ్యాప్తికి శ్రీ సుంకర ఎనలేని కృషి చేశారని, అయన లేనిలోటు తీరనదని ఆ ప్రకటనలో తెలిపింది

పట్టణ యువజన సమాఖ్య సంతాపం

ప్రముఖ అభ్యుదయ రచయిత, ప్రజాకవి శ్రీ సుంకర మృతి యువజనులను శోక సముద్రంలో ముంచివేసిన పట్టణ యువజన సమాఖ్య కార్యదర్శి శ్రీ కె. భాస్కరరావు ఒక ప్రకటనలో సంతాపాన్ని వ్యక్తం చేశారు

మంత్రి లక్ష్మీదేవికి స్వల్ప గాయం

హైదరాబాద్, సెప్టెంబరు 11

మహిళా సంక్షేమశాఖ మంత్రి శ్రీమతి యం. లక్ష్మీదేవి నేడు 'తృప్తి' సూపర్ బజార్ ప్రారంభోత్సవం చేయడానికి వచ్చిన సందర్భంలో వేదికమీదినుండి దొర్లి క్రింపడగా స్వల్పగాయం కలుగుతగిలింది. వెంటనే అమెను గాంధీ హాస్పిటల్‌కు తీసుకొనివెళ్ళారు

శస్త్రచికిత్స నిపుణులు శ్రీ కె.వి.సి. దత్తు అమెను పరీక్షచేసి ఆమె పాదంలో చిన్న ఎముక విరిందని, రెండు వారాలపాటు విశ్రాంతి అవసరమని చెప్పారు



ఇటీవల హైద్రాబాద్‌లో జరిగిన ప్రదేశ్ యువజన మహాసభలో 'యువజన' పత్రికను ఆవిష్కరించిన శ్రీ సుధాకర రెడ్డికి తొలిప్రతిని శ్రీ నల్లూరి వెంకటేశ్వర్లు అందచేస్తున్న దృశ్యం.

మహాసభ సందర్భంగా ముఖ్యమంత్రి వద్దకు వెళ్ళిన యువ మహిళా ప్రదర్శన దృశ్యం.

వర్ధమానదేశాలకృషి ఫలితాలు లేనిస్థితి

అమెరికా వైఖరి ఫలితంగా

ఐ. రా. స. సెప్టెంబరు 11

వాణిజ్యం, వనరుకల్పన, ద్రవ్యసంస్కరణలు, పారిశ్రామికాభివృద్ధికి సాంకేతిక సహకారం మొదలైన కీలక సమస్యలపై అభివృద్ధిచెందిన దేశాలు తమపట్ల వెనుకటి బాటతోనే వైఖరి అనుసరించడంవలన వర్ధమాన దేశాలు యిప్పటివరకు కోట్టి ఫలితాలు పొందలేకపోయాయి ముఖ్యంగా అమెరికా వైఖరికారణంగా ఈవిషయమై జరుగుతున్న సంప్రదింపులు ప్రస్తుతం సంధిదశలో పడ్డట్టు తెలుస్తోంది ఐ. రా. స. జనరల్ అసెంబ్లీ ఏర్పడ ప్రత్యేక సమావేశం ఇక్రవారం నుండి సూచిస్తుంది. ఈ మధ్య కాలంలో పైపర్చలు కొనసాగించుటకు అవకాశముంది.

ఈ చర్చలు సఫలం కానట్లయితే వర్ధమాన దేశాలకు తమకు ఒకతీర్మానం ప్రతిపాదించి వోటింగ్‌కైనా పట్టుబడవచ్చునని పరిశీలకులు భావిస్తున్నారు

ఇటీవల లిమాలో జరిగిన అలీన రాష్ట్రాల సమావేశంలో వర్ధమాన దేశాలతమధ్యలో తమ అర్థికసంగతులపై ఎప్పుడు సహకారం అందించుకొనే విషయమై బాలి ప్రతిపాదించిన సూత్రాలు మరో పై తీర్మానంలో పొందపరచవచ్చునని అనుకొంటున్నారు.

తంతి తపాలా ఉద్యోగులకు సహాయ నిధి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 11

వరదల్లాంటి ప్రకృతి వైపరీత్యాలకు గురఅయ్యే తంతి తపాలా ఉద్యోగులకు ఒక ప్రత్యేక సహాయనిధిని ఏర్పాటు చేయడానికి తంతి శాఖ నిర్ణయించింది

ఈ సహాయ నిధికై ఏర్పాటు చేసినట్లు టికి కమ్యూనికేషన్ల శాఖ మంత్రి అధ్యక్షులు కమిటీ సమావేశం రేపు ఇక్కడ జరుగుతుంది

తంతితపాలా ఉద్యోగుల సంక్షేమనిధి నుండి లక్ష రూపాయలు ఈ కొత్త సహాయ నిధికి విరాళంగా ఇవ్వబడింది.

తంతితపాలాబోర్డు తక్షణ సహాయనిధికి రు. 3 లక్షలు ఈ నిధికి ఇస్తుంది.

స్వచ్ఛందంగా ఈ సహాయనిధికి విరాళాలు ఇవ్వాల్సిందిగా తంతి తపాలా ఉద్యోగుల సంఘాలు నిధికి విజ్ఞప్తి చేశాయి.

నిర్ణీత రంగాలలో అమెరికా పెట్టుబడులు

శ్రీ సుబ్రహ్మణ్యం ప్రకటన

మద్రాసు సెప్టెంబరు 11

కొన్ని నిర్ణీత రంగాలలో అమెరికా ప్రైవేట్ పెట్టుబడులను అనుమతించడం జరుగుతుందని కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ పి. సుబ్రహ్మణ్యం నేడు తెలిపారు.

అంతేకాక అంతర్జాతీయ అభివృద్ధి పెట్టుబడులను ప్రోత్సహిస్తున్న అభ్యర్థనిండడిగా వుండబోదని ఎలేకరులతో మాట్లాడుతూ చెప్పారు

ఎగుమతి దృక్పథంగల పరిశ్రమలు, ప్రత్యేక సాంకేతిక పరిజ్ఞానం కావలసిన పరిశ్రమలలో అమెరికా పెట్టుబడులను అనుమతించడం జరుగుతుందన్నారు

కొన్ని నిర్ణీత రంగాలలో బహుళజాతి కార్పొరేషన్ల కార్యకలాపాలను కంట్రోలు చేయటం యిబ్బందిని అనుకోవటం లేదని చెప్పారు ఇప్పటికి తెలుసుకొన్న బహుళజాతి కార్పొరేషన్లు దేశంలో పరిచేస్తున్నాయని. వీటిలో ఎక్కువభాగం భారతీయకరణ చేయబడ్డాయని ఈ సంస్థల్లో కొద్దిమంది మాత్రమే విదేశీయులున్నారని తెలిపారు. వారిని బాగా కంట్రోలు చేయగలిగి నట్లు అయన చెప్పుకొన్నారు.

ఇటీవల విదేశాల్లో తాము జరిపిన పర్యటన ముఖ్యంగా ప్రపంచ బ్యాంక్, అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థల సమావేశాలకు సంబంధించి జయవంతమయినట్లే చెప్పవచ్చునన్నారు.

ఆ మైత్రికాలో వచ్చే జనవరిలో జరిగే ప్రపంచ బ్యాంకు సమావేశం బంగారం మారకం రెట్లపై పూర్తి అంగీకారానికి వస్తుందని తాను భావిస్తున్నానని అన్నారు.

అక్టోబరు 2 న గ్రామీణ బ్యాంకులు

గ్రామీణ ప్రాంతాలకు వుద్దేశించిన మొదటి 46 గ్రామీణ బ్యాంకులు అక్టోబరు రెండు నుండి పరిచేయటం ప్రారంభిస్తాయని శ్రీ సుబ్రహ్మణ్యం తెలిపారు.

197. మార్చినాటికి 50 గ్రామీణ బ్యాంకులు ఏర్పాటు చేస్తామన్నారు

ప్రతి బ్యాంకు 100 బ్రాంచీలతో కోటి మందికి సేవచేస్తుందని చెప్పారు.

బారత్ వ్యవహారాల్లో చైనా జోక్యం: సోవియట్ పత్రిక విమర్శ

మాస్కో, సెప్టెంబరు 10

అత్యవసర పరిస్థితి ఎకతాటిన సంబంధించి భారతదేశ అంతరంగిక వ్యవహారాల్లో చైనా అనవసరంగా జోక్యం చేసుకుంటున్నదని సోవియట్ పత్రిక "ఇంటర్నేషనల్ ఎఫైర్స్" విమర్శించింది.

దక్షిణాసియాలో పీకింగ్ విధానంపై ఒక వ్యాసాన్ని ప్రచురిస్తూ సాంస్కృతిక విప్లవ కాలంలో మావోయిస్టు సిద్ధాంతపు పోలి దక్షిణాసియా దేశాలకు వ్యతిరేకంగా మావో యిస్టుల విధానం వున్నదని ఆ పత్రిక తెలిపింది

అభివృద్ధి రోధకుల కుట్రలను ఓడించేందుకు ఇండ్ ప్రభుత్వం జూన్‌లో అత్యవసర పరిస్థితి ప్రకటించడం, ఆ తర్వాత తర్కలు తీసుకోవడంపై - అంతరంగిక వ్యవహారాల్లో జోక్యం చేసుకుంటూ దేశం యొక్క సార్వభౌమత్వం, సమగ్రతను దెబ్బ తీసేందుకు ప్రభుత్వానికి వ్యతిరేకంగా భారత అభివృద్ధ నిరోధక శక్తులను పీకింగ్ ప్రోత్సహిస్తున్నది

ఒకవైపున మా మాలు సంబంధాలు ఏర్పాటు చేసుకుంటామని ఎకటిస్తూ, మరో వైపు ప్రభుత్వ వ్యతిరేక శక్తులను ప్రోత్సహించే విధానాన్ని బ్యూ, మలేషియా, సింగపూర్, థాయ్‌లాండ్, ఇండోనేషియాలు పట్ల అనుసరిస్తున్నది.

శాంతి, స్నేహం బుద్ధిపం రూపంలో జరగాలి సోవియట్ వ్యతిరేక వ్యాఖ్యలు అనుసరించేటట్టు చేసేందుకు చైనా బెదిరింపు చర్యలను దిగుతున్నది అని ఆ పత్రిక పేర్కొన్నది.

కెన్నెడీ విమర్శకు బ్రిటన్ నిరాకరణ

లండన్ సెప్టెంబరు 11

డిగోర్షియాలో అమెరికా నౌకాస్థావరం నిర్మించేందుకు, ఆ దీవిలోని 1000 మందిని అక్కడినుండి ఖాళీచేయించి దుర్గ బ్రిటన్, అమెరికాలు కుట్ర ఎన్నాయని చేయుడిన సారాంశాలను బ్రిటిష్ విదేశాంగ కార్యాలయం నేడు నిరాకరించింది

డిగోర్షియానుండి ఖాళీచేసివెళ్ళిపోయేందుకు అక్కడి వృద్ధులు వ్యతిరేకత తెలియజేశారనీ, అయితే తర్వాత ఎటువంటి ఘర్షణ లేకుండానే అక్కడి ప్రజలందరూ సముద్రతీరానే వెళ్ళిపోయారని తాము అంగీకరించుకున్నామని ఆ ప్రకటనలో తెలిపారు.

డిగోగార్షియాలో అసలు ప్రజలే లేరని బ్రిటన్, అమెరికా ప్రభుత్వాలు పలుసార్లు చెబుతూ వచ్చాయనీ, కాని అక్కడ నుండి 1000 మంది ప్రజలు వెళ్ళిపోయేట్లు బ్రిటన్ అమెరికాలు బలవంతం చేశాయని అమెరికా పత్రికలు తెలియజేశాయని అమెరికా సెనేటర్ ఎడ్వర్డ్ కెనెడీ ఒక ప్రకటనలో విమర్శించారు.

"చిత్తంవచ్చినట్లు పయనించండి"

కేంద్ర రైల్వే పథకం

బొంబాయి, సెప్టెంబరు 11

వినోద యాత్రను అభివృద్ధి చేయటానికి కేంద్ర రైల్వేలు "చిత్తం వచ్చినట్లు పయనించండి" టిక్కెట్లను ప్రవేశ పెట్టింది.

రేపటినుండి విక్టోరియా టెర్మినస్‌లో ఈ టిక్కెట్లను అమ్ముతారు ఎయిర్ కండిషన్ తరగతి టిక్కెట్లు ఖరీదు 200 డాలర్లు, మొదటి తరగతి టిక్కెట్లు ఖరీదు 80 డాలర్లు, రెండవ తరగతి టిక్కెట్లు ఖరీదు 25 డాలర్లు. భారతదేశంలో ఏ ప్రాంతాన్నయినా (దూరంతో నిమిత్తం లేకుండా) ఈ టిక్కెట్టు పై సందర్శించవచ్చును అయితే 21 రోజులకు మాత్రమే ఈ టిక్కెట్టు చెల్లుబడి అవుతుంది.

భారతదేశాన్ని సందర్శించే విదేశీయులకు, విదేశాలలో నివసిస్తున్న భారతీయులకు ఘాతమే ఈ టిక్కెట్లను అమ్ముతారు.

కోర్టుముందు సమస్తిపూర్ నిందితులు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 11

సమస్తిపూర్ బాంబు ప్రేలుడు నిందితులు సిలిగురిలో ముగ్గురిని ఛీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ శ్రీ టి యస్ అప్రూవ్ ముందు నిన్న యిక్కడి హాజరు పరిచారు.

అనందీహార్జ్ అసుయాయు లైన సంతోషానంద్, రంజన్‌ద్వివేది సుదేవానందలపై మాజీ రైల్వేమంత్రి శ్రీ లలిత్ నారాయణ్ మిశ్రా హత్యకు కుట్రచేశారని నేరం అరోపించబడింది

నలుగురు నిందితులపైనా సి బి ఐ ఛార్జిషీట్ దాఖలు చేసింది

నాలుగవ నిందితుడైన మరో ఆనంది మార్గి యుడు శ్రీరామ్‌నాథ్ ప్రసాద్ పాట్నా జైలులో వున్నాడు. అయన్ని తీసుకువచ్చి సెప్టెంబరు 24 లోగా హాజరు పరచేందుకు కోర్టు యిరోజు ప్రత్యేక వారంట్ జారీ చేసింది.

చక్కెర కల్తీ నేరంపై లారీ యజమాని, డ్రైవరు అరెస్టు

కాకినాడ, సెప్టెంబరు 11

తూర్పుగోదావరిజిల్లా రామచంద్రపురం తాలూకా చెల్లూరు సర్వారాయ షుగరీమిలు చక్కెర బస్తాలను తోర్లాసుకు నౌకలో ఎగుమతిచేసే నిమిత్తం. రోడ్డుమీదగాలారీలో అయితే ఆ చక్కెర మార్గమధ్యలో కల్తీ చేయబడినందువల్ల, విశాఖపట్టణంలో ఆ చక్కెర నౌకలను ఎగుమతి చెయ్యకుండా నిలిపివేయబడింది

మార్గమధ్యలో తాము పంపిన చక్కెర బస్తాలు కల్తీ చెయ్యబడ్డాయని సూపర్‌మిల్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసు ఫిర్యాదు చేయగా, తూర్పుగోదావరిజిల్లాలో కేసు రిజిస్టరు చేయబడింది. యస. పి శ్రీ పి. వెంకట రమణారెడ్డి, అదనపు యస్. పి (కాకినాడ) శ్రీయుతులు ఇ తిరుపతిరావు (సర్కిల్ ఇన్‌స్పెక్టరు) పి రంగారావు (ఎస్ఐ స్పెక్టర్) రామచంద్రాపురం శీలాగార్లు సహాయంలో కాకినాడ తాలూకా శీలు గ్రామస్థులు ఎ. వి. టి 174 లారీ యజమాని ఎలుగంటి అప్పారావు ఇంటిపై దాడిచేసి, 49 బస్తాల చక్కెర స్వాధీనం చేసుకున్నారు సర్వారాయ సుగర్ ఫ్యాక్టరీ ప్రత్యేక ప్రమాణగల 9 చక్కెర బస్తాను వైజాగ్‌లోని పాసీ క్లియరింగ్ ఏజెంటు దెలిపరీ యివ్వవలసిందిగా ఆ లారీకి వసగిందబడింది. 49 బస్తాల చక్కెరకు వివిధ చక్కెర కంపెనీల పేరుగల గోనె సంచులలో కట్టారు. మిగిలి, 41 బస్తాల వంద చార 48 బస్తాల అమోనియం సల్ఫేటుతో కల్తీ చేశారు పోలీసులు లారీ యజమాని అప్పారావును: అతని కొడుకు సూర్యారావును, అప్పారావు అల్లుడి బావమరిది కీసను, డ్రైవరుఅయిన కొమిలి చంద్రరావును అరెస్టు చేశారు కేసు దర్యాప్తు జరుపుతున్నారు. (సి. వి)

కర్నూలుజిల్లాలో చెరువులకు నీరు

కర్నూలు, సెప్టెంబరు 10

ఇటీవల కురిసిన వర్షాల ఫలితంగా కర్నూలు జిల్లాలోని అన్ని చెరువులు నిండిపోయాయని జిల్లా కలెక్టర్ శ్రీ కె. కోసల్ రామ్ తెలిపారు.

చెరువుల కిందవున్న పొలాలలో పంటలు బాగావున్నాయనీ, గిరుబడి బాగా వస్తుందని అయనన్నారు. వేరుశెనగ, కొర్ర పంటలు బాగున్నాయనీ, జొన్నపంట వేస్తున్నారని అయన తెలిపారు.

ఇప్పటివరకు జిల్లాలో 21 వేల భూమి లేని పేదకుటుంబాలకు 26 వేల హెక్టార్ల భూమిని పంచిపెట్టడం జరిగిందని. 9500 ఇండ్లస్థలాలకుపట్టాలిచ్చామని అయనన్నారు.

మృతుల కుటుంబాలకు రాష్ట్రప్రభుత్వ సాయం

హైదరాబాద్, సెప్టెంబర్ 10

జంటనగరాలలో భారీవర్షాలవల్ల ఇళ్ళు కూలి మరణించిన 9 మంది కుటుంబాలవారికి రాష్ట్రప్రభుత్వం రు. 50 నుండి రు 1000 వరకు సహాయాన్ని ప్రకటించింది.

మరణించినవారి కుటుంబాలకు రు. 200 ఎక్స్‌గ్రేషియాను, గాయపడినవారికి రు.50 నుండి రు. 100 చొప్పున మున్సిపల్ కార్పొరేషన్ చెల్లించిందని అయన చెప్పారు.

మరణించటానికి దారితీసిన పరిస్థితి మరణించిన వ్యక్తి సంపాదించే వ్యక్తికాదా అనేదానిని ఆధారంగా చేసుకొని రాష్ట్ర ప్రభుత్వం సహాయాన్ని అందచేస్తుంది.

ఈ సంవత్సరంలో 5 లైట్‌హౌసుల నిర్మాణం పూర్తి

న్యూఢిల్లీ సెప్టెంబరు 11

నిర్మాణంలోవున్న 5 లైట్‌హౌసుల పని చురుగ్గా సాగడ తో ప్రస్తుత సంవత్సరంలోనే అవి పనిచేయ ప్రారంభించ వచ్చును

అండమాన్నులో రెండు లైట్ షిప్‌లు ఒకటి, కేరళ, గోవాల్లో ఒక్కొక్కటి నిర్మాణంలో వున్నట్లు అధికారిక్యా తెలుపబడింది

రు. 2.14 కోట్ల వ్యయంతో మరో 19 లైట్‌హౌసుల నిర్మించే విషయం పరిశీలనలోవుంది.

ఈ లైట్‌హౌసుల నిర్మాణం తీరప్రాంతాలైన గుజరాత్, గోవా, కేరళ, తమిళనాడు ఆంధ్రప్రదేశ్, అండమాన్ దీవులకు నౌకారవాణా సౌకర్యాలు ఎంతో మెరుగు పడతాయి

కాక్సిటో పట్టణం విముక్తి సేనల స్వాధీనం: అంగోలాలో

లండన్, సెప్టెంబరు 11

అంగోలా విముక్తికై పోరాటం కొనసాగిస్తున్న అంగోలా ప్రజా విముక్తి ఉద్యమం లండన్ - కాక్సిటోల ముఖ్యమైన కీలకమైన రోడ్డును, సుమారు 10 వేల మంది జనాభాగల కాక్సిటోపట్టణాన్ని స్వాధీనం చేసుకుంది. అక్కడినుండి అంగోలా విముక్తి ఉద్యమాన్ని నిర్వహిస్తుంది.

పోర్చుగీసు వలసలకు స్వాతంత్ర్యం ఇవ్వాలని సూతన ప్రభుత్వంచేసిన నిర్ణయం మేరకు నవంబరు 11 వ తేదీన అంగోలాకు స్వాతంత్ర్యం యిస్తారు పోర్చుగీసు వలస అయిన మొజాంబిక్‌కు యిదివరకే స్వాతంత్ర్యం యిచ్చిన విషయం వారసులకు విదించే

చైనా బలపరుస్తున్న ఎమ్. ఎల్. ఎ. ఎ అంగోలా రాజధాని లండన్‌కు 19 కలో మీటర్లదూరంలోవుంది అయితే వారందరికీ తరిగి సమ్మతించైనట్లు నెట్టివేశారా లేదా అన్న సమాచారం యింకా తెలియలేదు.

అంగోలా ప్రజావిముక్తి ఉద్యమం యీ సంవత్సర మే 28 వ తేదీ వరకు కాక్సిటో నగరంపై అధిపత్యం కలిగివుంది తర్వాత జూలైలో తీవ్రపోరాటానంతరం అనంతరం ఎమ్. ఎల్. ఎ. స్వాధీనం అయింది. ఇప్పుడు తిరిగి అనగరంపై విముక్తి ఉద్యమం ఆధిపత్యం సంపాదించింది ఈ ఎట్టణం పోవడంవల్ల, ఎమ్. ఎల్. ఎ. ఎక్కువ తీవ్రవనకడితే వెంటనే బస్సులు నడవవచ్చును.

రాజమండ్రి, కాకినాడలను కడియాల్లగడ్డ రామవరం తిరిగే బస్సులకు దేవరపల్లి నుండి రామవరం వరకు ఈ 7 మైళ్ళు కంకరరోడుమీద లారీలు, బస్సులు తిరుగుట వల్ల రాళ్ళుపైకిలేచి రోడ్డు పాడైంది అందువల్ల కాకినాడ బస్సులు రాత్రిపూట నడిపే టప్పటికి లారీలలో అడ్డేస్తున్నారు. ప్రయాణీకులు అర్ధరాత్రి అడివిలో ప్రయాణం చెయ్యలేక ఇబ్బంది పడుతున్నారు కాబట్టి వెంటనే రోడ్డుపేళ మొత్తం బస్సులు కడప నడిపించాలి

దువ్వపాలెం నుండి మోహనాపురం మీదుగా కొలనుచింతలపూడి వరకు బస్సులు నడిపించాలి. దాన్యపాలెం వరకు రోడ్డు వంతెనలు 4 మైళ్ళు పూర్తిఅయి 2 సంవత్సరాలైంది. లక్ష్మీపురంవద్ద ఎలేరులు, సింగారెడ్డిపాలెంవద్ద కన్నేరులు వంతెనలు కట్టిస్తే చివరకు బస్సులు వెళ్ళి 70 గ్రామాల ప్రజలకు అన్ని సదుపాయాలు కలుగుతాయి.

కాకినాడ నుండి కుట్ట వాడపోయే బస్సులు భద్రవాలం, సీలేరులకు, పోడిగిండ టానికి గాటిలమీద ఎని తొందరగా పూర్తి చేస్తే మూడు జిల్లాల గిరిజన ప్రాంతాలకు ప్రయాణ సదుపాయం విశాఖపట్నం నుండి హైదరాబాద్‌కు దగ్గర దారికూడా ఎర్పడుతుంది

రాజమండ్రి నుండి రంపచోడవరం మీదుగా రామవరం తిరిగే ఒకే బస్సుకు బదులు రెండు బస్సులు చేసి ఈ బస్సులు ఏనుగుకొమ్ము కాలవల దగ్గరనుండి రుద్రవర్తి, రామవరం, బందమామిళ్ళు, రేకళ్ళ మీదుగా కొయ్యూరు కలిపితే చి. తపల్లి బస్సులకు కలిసిపోయి 60 మైళ్ళు ఏలేశ్వరం మీదుగా వెళ్ళే చుట్టుదారి 14 మైళ్ళు దగ్గరదారి అవుతుంది. ఇక్కడ వంతెనలు, సమితి రోడ్డు కొంతవరకు పూర్తయినది.

వై రామవరం నుండి సీలేరు అడవిలో నుండి అడ్డుదారి సుమారు 40 మైళ్ళు. బస్సు ప్రయాణం 180 మైళ్ళు. మూడు బస్సులు మారాలి. అల్లూరి సీతారామరాజు పోరాటం రోజుల్లో అడ్డుదారి చాలావరకు దుమ్ముకొండ పర్వతం పొడుగునా బాట వేసి యున్నది. ఈ బాట వెడల్పుచేసి రోడ్డువేస్తే ఒరిస్సా, మధ్యప్రదేశ్‌లకు అంది పుచ్చుకున్నట్లు ఉంటుంది

దేవీపట్నం నుండి మంటూరు మీదుగా కొండమొదలు ఇది సుమారు 10 మైళ్ళు. పూర్వంనుండి అడవి వ్యాపారం గురించి వేసిన లారీ బాటలు ఉండనే ఉన్నవి. ఇది రోడువేస్తే భీమునిపట్నం పెద్దరూటుతో కలిసిపోయి. తూర్పు వర్చిమ గోదావరి జిల్లాల గిరిజన ప్రాంతాలకు చాలా ఉపయోగం

ప్రభుత్వం పై కార్యక్రమాలను పూర్తి చేసి గిరిజన ప్రాంతాల యొక్క ఆర్థిక సదస్సులు మార్చు చెందేటట్లు చేయాలని కోరుతున్నాను

ఇట్లు
హనుమంత సత్యనారాయణ,
అడ్డతీగెల

ఢిల్లీలో వెంకటేశ్వర దేవాలయానికి శంకుస్థాపన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 11

దక్షిణ ఢిల్లీలోని రామకృష్ణాపురంలో వెంకటేశ్వరస్వామి దేవాలయ నిర్మాణానికి కేంద్ర పరిశ్రమలమంత్రి శ్రీ టి ఎ పాయ్ నేడు శంకుస్థాపన చేశారు

తిరుపతిదేవాలయం నిర్మించబడిన విజయనగర శిల్పపద్ధతితో దీనిని కూడా నిర్మించదలచారు.

ఢిల్లీ శ్రీవెంకటేశ్వర సొసైటీ అధ్యక్షులు, సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి శ్రీ రాజగోపాలయ్యంగార్ మాట్లాడుతూ వేద పాఠశాలను కూడా నెలకొల్పుటకు నిర్ణయించినట్లు తెలిపారు.

వినోబాభావే ఆరోగ్యపరిస్థితి మెరుగు

ఎన్నార్, సెప్టెంబరు 11

ఆచార్య వినోబాభావేకు ఆరోగ్యపరిస్థితి మెరుగ్గాఉందని, ఆయనకు జ్వరం తగ్గిందని చికిత్సచేస్తున్న డాక్టర్లు నేడు తెలియచేశారు.

శ్రీ భావే నేటికి 80 సంవత్సరాలు నిండాయి

ఇటీవలనే ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ ఢిల్లీనుండి విమానంలో వచ్చి ఆయన్ను చూచి వెళ్ళిన విషయం పాఠకులకు విదితమే

శ్రీ భావే ఉపశిరితిత్తులకు సంబంధించిన వ్యాధితో బాధపడుతున్నారని, అయితే చికిత్సకోసం ఇచ్చిన మందులు బాగా పని చేశాయని చికిత్స చేస్తున్న డా॥ ఎస్. ఎస్ హోస్కేరి, డా॥ ఎస్.పి నాయుడు తెలియచేశారు

కేంద్ర ఉద్యోగులకు 4644 గృహాలు త్వరలో నిర్మాణం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 12

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో వివిధ నగరాల్లో స్వల్ప, మధ్య తరహా ఆదాయ వర్గాల కేంద్ర ఉద్యోగులకు 4644 నివాస గృహాల నిర్మాణంచేయుటకు కేంద్ర గృహ నిర్మాణ మంత్రిత్వశాఖ నిర్ణయించింది

ఢిల్లీలో 1942, న్యూఢిల్లీ గజియాబాదులో 1400, కలకత్తాలో 1000, బొంబాయిలో 124 చండీగఢ్‌లో 108, సిమ్లాలో 8 గృహాలు నిర్మించబడతాయి.

ఇందుకొరకు రు 7 కోట్లు కేటాయించబడింది

మరో వరదప్రమాదం తప్పిన పాట్నా

పాట్నా, సెప్టెంబరు 11

పాట్నాకు మరో వరద ప్రమాదం తప్పిపోయింది గంగానదిలో వరద తీవ్రత పెరగడంలేదు

వచ్చే 36 గంటల్లో రాష్ట్ర రాజధానికి వరద ప్రమాదం లేదని వరదలను గురించి ముందుగా తెలియచేసే కేంద్ర డివిజన్ యస్ ఐ కి తెలిపాయి

ఎగువప్రాంతంలో గంగానది ప్రవాహం నిలకడగా వుందని, రాత్రంతా మితంగా పెరుగుతూ వున్నదని తెలియ పర్చింది

ఎగువప్రాంతంలో గంగానది ప్రవాహం నిలకడగా వుందని, రాత్రంతా మితంగా పెరుగుతూ వున్నదని తెలియ చేశారు

తేనెటీగలు

ఏజన్సీ ఏరియాలో రహదారి సౌకర్యం

మహాశయా!

తూర్పుగోదావరిజిల్లా ఎల్లవరం, రంపచోడవరం తాలూకాలలో రహదారి సౌకర్యాలు పెరిగి బస్సులు తిరగటం మొదలు పెట్టిన ఈ పదినంవత్సరాలనుండి గిరిజనులు ఉత్పత్తిచేసే చింతపండు, కీకాయి, కమలా, బత్తాయి, నిమ్మ, నారింజ, అల్లరి మొదలైన సరుకులకు కలిపి పెరగటమేకాకుండా ప్రభుత్వ అటవీ సంపద అంటే చిరుమానుపుల ధరలు రు 10 నుండి రు 200 కు పెరిగింది.

అయితే రహదారి సౌకర్యాలు ఇంకా చెందాలి. దేవీపట్నంనుండి భీమునిపట్నం రోడు ప్రారంభించి 30 సంవత్సరాలు కావస్తుంది. కంకర పూర్తయినప్పటికీ కొన్నిచోట్ల యిదుకూడా పేరాలు వాపమ్మపేలనుండి చెరువుపాలెంవరకు 9 మైళ్ళు ఈ రోడ్డుకు రాళ్ళు మరుపుతుచేసి గోండోలు పద్ధతి వారెనకడితే వెంటనే బస్సులు నడవవచ్చును.

రాజమండ్రి, కాకినాడలను కడియాల్లగడ్డ రామవరం తిరిగే బస్సులకు దేవరపల్లి నుండి రామవరం వరకు ఈ 7 మైళ్ళు కంకరరోడుమీద లారీలు, బస్సులు తిరుగుట వల్ల రాళ్ళుపైకిలేచి రోడ్డు పాడైంది అందువల్ల కాకినాడ బస్సులు రాత్రిపూట నడిపే టప్పటికి లారీలలో అడ్డేస్తున్నారు. ప్రయాణీకులు అర్ధరాత్రి అడివిలో ప్రయాణం చెయ్యలేక ఇబ్బంది పడుతున్నారు కాబట్టి వెంటనే రోడ్డుపేళ మొత్తం బస్సులు నడిపించాలి

దేవీపట్నం నుండి మంటూరు మీదుగా కొండమొదలు ఇది సుమారు 10 మైళ్ళు. పూర్వంనుండి అడవి వ్యాపారం గురించి వేసిన లారీ బాటలు ఉండనే ఉన్నవి. ఇది రోడువేస్తే భీమునిపట్నం పెద్దరూటుతో కలిసిపోయి. తూర్పు వర్చిమ గోదావరి జిల్లాల గిరిజన ప్రాంతాలకు చాలా ఉపయోగం

ప్రభుత్వం పై కార్యక్రమాలను పూర్తి చేసి గ

విశాలాంధ్ర

1975 సెప్టెంబరు 13 శనివారం

అంతర్జాతీయ తెలుగు సంస్థ

ప్రపంచ తెలుగు మహాసభలు జరిగిన అనతి కాలంలోనే మహాసభ తీర్మానం మేరకు అంతర్జాతీయ తెలుగు సంస్థ ఆవిర్భవించడం హర్షనీయం.

మన దేశంలో హిందీ తరువాత ద్వితీయ స్థానం తెలుగు భాషదే అయినప్పటికీ తెలుగు భాష, సాహిత్యం, సంస్కృతి, చరిత్ర గురించి యిరుగు పొరుగు రాష్ట్రాల వారికి అంతగా తెలియదు. ప్రత్యేక రాష్ట్రం లేని కారణంగా నిన్న మొన్నటి వరకు మద్రాసీలు గానే వ్యవహరించబడుతూ వచ్చిన మన జాతికి రెండు వేల సంవత్సరాల చరిత్ర, వేయి సంవత్సరాల సాహిత్యం ఉన్న సంగతి యింతవరకు మరుగునపడే వుంది.

స్వరాష్ట్రంలో అయిదుకోట్లమంది తెలుగువారు, యిరుగు పొరుగు రాష్ట్రాలలో, విదేశాలలో మరో కోటిమంది తెలుగు ప్రజలు ఉన్నారు. అందుచే తెలుగు భాషాభివృద్ధికి, తెలుగువారి చరిత్ర, సంస్కృతి, సాహిత్యాల గురించిన పరిశోధనలు జరుపడానికి, దేశీయ భాషలలోనికి, అంతర్జాతీయ భాషలలోకి అనువాదాల ఆదాన ప్రదానాలకు అంతర్జాతీయ తెలుగు సంస్థను ఏర్పర్చడం ఎంతైనా అవసరం.

దీర్ఘకాల పరాయి పరిపాలన, పరాయి భాషా వ్యాప్తి వలన దేశీయ భాషల అభివృద్ధి వెనుకబడిపోయింది. భారతీయ భాషలలో పెంపొందిన సాహిత్యంకంటే మనకు పరాయి భాషలలో సాహిత్యం గురించిన పరిచయమే మెండు. భారత జాతీయ సమైక్యతను పటిష్టం చేసుకొనడానికి, దేశానికి పరిపుష్టమైన అనుసంధాన భాషను రూపొందించుకొనడానికి వివిధ భారతీయ భాషలమధ్య సాహిత్యాలమధ్య పెద్ద యెత్తున సంబంధ బాంధవ్యాలు పెంపొందాలి. అంతర్జాతీయ తెలుగు సంస్థ దీనిని తన ప్రథమ కర్తవ్యంగా ఎంచాలి.

ఇరుగు పొరుగు రాష్ట్రాలలోను, విదేశాలలోను ఉన్న తెలుగు ప్రజలు తమ మాతృ భాషను నేర్చుకోడానికి వలసిన అన్నిసదుపాయాలు, సహాయాలు అందజేయడం రెండవ ప్రధాన కర్తవ్యంగా ఈ సంస్థ పాటుపడాల్సి వుంటుంది.

అంతర్జాతీయ భాషలలోకి తెలుగు గ్రంథాల అనువాదం, తెలుగు భాషాధ్యయనానికి శాస్త్రీయ పద్ధతుల రూపకల్పన, బహుముఖ పరిశోధనలు ఈ అన్ని కార్యక్రమాలలోను అంతర్జాతీయ తెలుగు సంస్థ నిర్దిష్ట కార్యక్రమంతో ముందుకు సాగాలి.

నవయుగాంధ్ర వైతాళికులైన కందుకూరి, గురజాడ గిడుగు, కొమర్రాజు, మాడపాటి, సురవరం మున్నగు మహనీయులు ప్రారంభించిన తెలుగుజాతి సాంస్కృతిక పునరుజ్జీవన వోద్యమాలకు ఈ సంస్థ తగిన వాదనత్వం వహించాలి.

ఇంతవరకు తెలుగు ప్రజల చరిత్ర, సంస్కృతి, సాహిత్యం గురించిన పరిశోధనలు, విజ్ఞాన సర్వస్వాల రచనలు ఆధునిక శాస్త్రీయ పద్ధతులపై చారిత్రిక వాస్తవిక దృక్పథాలతో కూడినవిగా లేవు. చరిత్ర సంస్కృతి, అంతా రాజులు, రాణులు, సేనానులు యుద్ధాలతోనే గాని సమకాలీన సామాజిక పరిస్థితుల పరిశీలనా దృష్టితో కూడినవిగా లేవు. చరిత్రలో సామాన్యుని పాత్ర ఏమిటో ఇకముందు జరిగే పరిశోధనలలో ప్రస్ఫుటం కావాలి. ఇది ప్రజల యుగం. ఈ యుగ ధర్మం సంస్థ కృషిలో ప్రతిబింబించాలి.

అంతర్జాతీయ తెలుగు సంస్థ అట్టి సమగ్ర దృక్పథంతో కూడిన క్రియాశీల, పురోగామి సంస్థగా రూపొందినప్పుడే తన ముందున్న మహత్తర కర్తవ్యాను జయప్రదంగా నెరవేర్చగల్గుతుంది.

ఉడిపిలో జీవిత భీమా ఏజెంట్ల సభ

విజయవాడ సెప్టెంబరు 11

భారత జీవిత భీమా ఏజెంట్ల "సమాఖ్య" సర్వసభ్య సమావేశం ఉడిపిలో త్వరలో జరుగనున్నట్లు సమాఖ్య దక్షిణ మండల ఉపాధ్యక్షులు శ్రీ కొత్త మాధవరావు విజ్ఞప్తి చేశారు

శ్రీ మాధవరావు యిటీవలనే సమాఖ్య ఉపాధ్యక్షులుగా ఎన్నికయారు.

ఏజెంట్ల సమస్యలను పరిష్కరించడంలో, ఏజెంట్ల జీవన పరిస్థితులను దృష్టిలో వుంచుకొని జీవితీమా పథకాలు తగు సలహాలు యివ్వడంలో భారత జీవిత భీమా ఏజెంట్ల సమాఖ్య కీలకపాత్రను నిర్వహిస్తున్నదన్నారు

కళింగపట్నం డివిజన్‌లో నలుగురు ఏజెంట్లు ఎలాంటి నష్టం లేకుండా తిరిగి ఏజెన్సీ పొందగలిగారు. సమాఖ్యలో సభ్యులుగా చేరవలసిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు

రైలులో గడ్డి రవాణా 15 రోజులు జైలు శిక్ష

విజయవాడ, సెప్టెంబరు 12

రైలు కంపార్టుమెంట్స్‌లో గడ్డి రవాణా చేస్తున్న 20 మంది ప్రయాణీకులను గిద్దలూరు, నంద్యాల రైల్వే స్టేషన్‌లవద్ద అధికారులు యిటీవల పట్టుకున్నారు.

గిద్దలూరు కోర్టులో హాజరుపరచగా 12 నుండి 15 రోజుల వరకు శిక్ష విధించారు.

ఐ. డి. పి. ఎల్. చైర్మన్‌గా జైశుక్లాల్ హాఫీ

న్యూఢిల్లీ సెప్టెంబరు 11

ఇండియన్ డ్రగ్స్ అండ్ ఫార్మాస్యూటికల్స్ లిమిటెడ్ చైర్మన్‌గా శ్రీ జైశుక్లాల్ హాఫీ నియమితులయ్యారు. ఒక సంవత్సరంపాటు ఆయన ఈ పదవిలో ఉంటారు ఈ సంవత్సరం స్పెషల్‌లో మందుల కంపెనీ వ్యవహారాలను పరిశీలించిన కమిటీకి ఈయన అధ్యక్షులుగా వ్యవహరించారు

సభలు - సమావేశాలు

పశ్చిమ గోదావరిజిల్లా విద్యార్థి ఫెడరేషన్ సదస్సు యీ నెల 14 వ తేదీ ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు తాడేపల్లిగూడెం లోని జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ హాలులో (స్టేషన్ రోడ్డు, ఆంధ్రా బ్యాంకు పైన) జరుగుతుంది

* * *

వరంగల్‌జిల్లా మానుకోట తాలూకా రైతుసంఘ కౌన్సిల్ అత్యవసర సమావేశం యీ నెల 17 న తొర్రూరులో జరుగును.

గ్రామస్థాయి వ్యవసాయ కార్మికసంఘాల ఏర్పాటు

పలు ప్రాంతాల్లో

విజయవాడ, సెప్టెంబరు 6

ప్రధాని నూతన ఆర్థిక కార్యక్రమంపట్ల అనందోత్సాహాలను ప్రకటిస్తూ రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయ కార్మికులు సమధికోత్సాహంతో తమ సంఘాన్ని గ్రామ గ్రామాన నిర్మించుకుంటూ తమ సమస్యల పరిష్కారానికి భవిష్యత్ కార్యక్రమం రూపొందించుకుంటున్నారు. వ్యవసాయ కార్మిక సంఘ నాయకులు, కార్యకర్తలు ఎంతో చొరవతో దేశపరిస్థితులను వివరిస్తూ వ్యవసాయ కార్మికులను సంఘటిత పరుస్తున్నారు.

తిరువూరు తాలూకా

కృష్ణాజిల్లా తిరువూరు తాలూకా కలగర శివారు లక్ష్మీపురంలో శ్రీ కొక్కెర గిరిగడ్డ అధ్యక్షతన వ్యవసాయ కార్మికుల సమావేశమై శ్రీ పిరిడి గోపాలం అధ్యక్షులుగా, శ్రీ మిరియాల ఇసాక్ కార్యదర్శిగా సంఘ నిర్మాణం చేసుకున్నారు.

తాలూకా వ్యవసాయ కార్మికసంఘ కార్యదర్శి శ్రీ ఎ. జగన్నాధారావులు నూతన ఆర్థిక కార్యక్రమాన్ని వివరించారు. బంజరు భూములు ఇళ్ళస్థలాలు తదితర సమస్యలపై కృషి చేయాలని నిర్ణయించారు. 'మాలిదండు' ఎత్తికకు చందా కట్టారు.

తిరువూరు తాలూకా పెద్దవరం గ్రామ వ్యవసాయ కార్మికులు 81 మంది శ్రీ బుంకా రామయ్య అధ్యక్షతన సమావేశమై సంఘాన్ని నిర్మించుకున్నారు సమావేశంలో తాలూకా వ్యవసాయ కార్మిక సంఘ కార్యదర్శి శ్రీ ఎ జగన్నాధారావులు హాజరై రాజకీయ పరిస్థితి, ఆర్థిక కార్యక్రమం గురించి వివరించారు

ప్రధాన మంత్రి ప్రకటించిన ఆర్థిక కార్యక్రమాన్ని బలపరుస్తూ తీర్మానం ఆమోదించారు.

గ్రామంలో 81 కుటుంబాలకు, సర్వే నెంబర్లు గల 140 ఎకరాల బంజరు భూమిని పట్టా పద్ధతిగా భూస్వాములు తమ ఆధీనంలో వుంచుకొని అనుభవిస్తున్నారు. ఆ భూమిని విడిగొటి వ్యవసాయ కార్మికులకు పట్టాలు యివ్వనందునిగా అధికారులను కోరుతూ తీర్మానించారు.

ఇండ్ల స్థలాల కొరకు అర్జీలు పెట్టుటకు లిస్టు తయారు చేయుటకు కార్యక్రమం తీసుకొన్నారు.

శ్రీ పైడిమల్లి రంపులు అధ్యక్షులుగా, శ్రీ చిలుకూరు వీరాలు కార్యదర్శిగా ఎన్నుకోబడ్డారు.

రాజుపేట వ్యవసాయ కార్మికుల అర్జీలు

తిరువూరు రాజుపేట వ్యవసాయ కార్మిక సంఘం అధ్యర్యాన ఇండ్లస్థలాల కొరకు లిస్టు తయారు చేసి కృష్ణాజిల్లా కలక్టరుకు 90 మందితో అర్జీ పెట్టారు, దీని కాపీలు సోషల్ సెరి పిరి ఆఫీసరికు, రెవిన్యూ డివిజనల్‌ఆఫీసరికు, తిరువూరుతాలూకా తహసిల్దారుకు, జిల్లా వ్యవసాయకార్మిక సంఘానికి పంపుకున్నారు.

కలగర శివాయ లక్ష్మీపురం గ్రామం నుండి సాగు చేస్తున్న బంజరుకు పట్టాలు యివ్వాలని పట్టాలు యిచ్చిన పాటికి భూమి చూపించమని అర్జీలు పెట్టుకున్నారు.

ఎల్లారెడ్డిలో జనరల్‌బాడీ

నిజామాబాదుజిల్లా ఎల్లారెడ్డిలో జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం అధ్యర్యాన గతనెల 30 న జనరల్‌బాడీ సమావేశం శ్రీ రాజేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. పదిహేడు గ్రామాల నుండి రెండు వందల మంది కార్యకర్తలు హాజరయ్యారు. ఈ సమావేశానికి జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ వేమూరి బాలయ్య హాజరై సంఘ నిర్మాణాన్ని గురించి, ప్రధాని 20 సూత్రాల ఆర్థిక కార్యక్రమాన్ని గురించి గ్రామాలలో ప్రచారం చేయాలని ఉద్బోధించారు. సాయంత్రం డిగ్రీ పంపుజరిగింది. 300 మంది పాల్గొన్నారు. రాత్రి 7 గంటలకు తాలూకా కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ టి. రామకృష్ణయ్య అధ్యక్షతన బహిరంగ సభ జరిగింది. ఈ సభలో శ్రీయుతులు వేమూరి బాలయ్య, కె వెంకటేశ్వర్లు, రాజేశ్వరరావు, ఉమాశంకర్ 20 సూత్రాల పథకం గురించి అత్యవసర పరిస్థితి అవసరాన్ని గురించి వివరించారు.

అయితే ఈ సభకు కాంగ్రెసు నాయకులకు ఆహ్వానాలు పంపినా జిల్లా కాంగ్రెసు వర్కింగు కమిటి సభ్యులు శ్రీ సుంకి హనుమంతులు ఆనారోగ్య కారణాల వల్ల రాలేక లేఖ వ్రాశారు. ఆ లేఖను సభలో చదివి ప్రజలకు వినిపించటం జరిగింది.

భద్రాచలం డివిజన్‌లో

భద్రాచలం డివిజన్‌లో గ్రామ వ్యవసాయ కార్మిక కమిటీల నిర్మాణం జరిగింది గత నెల 16 వ తేదీన సీతంపేట గ్రామంలో జరిగిన సమావేశానికి 6 గ్రామాల నుండి 215 మంది వ్యవసాయ కార్మికులు హాజరయినారు ఇందులో స్త్రీలు కూడా హాజరైనారు. సమావేశానికి శ్రీమద్దిబోయిన నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు. డివిజన్ కమ్యూనిస్టు సమితి సభ్యులు శ్రీ కర్రి ఎక్కిరు భద్రాచలం తాలూకా పార్టీ సభ్యులు శ్రీ మందరపు మృత్యుంజయులు వారి జిల్లా జిల్లా వ్యవసాయ కార్మిక సంఘ అధ్యక్షులు శ్రీ టి భూపతిరావు సంఘ నిర్మాణాన్ని, రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం కర్తవ్యాలను వివరించారు. 20 అంశాల ఆర్థిక కార్యక్రమం దానిని అమలు జరిపించుకోవాల్సిన పరిస్థితి వివరించారు

తొగుడెం గ్రామ వ్యవసాయ కార్మిక సంఘానికి మాలోత్ భీమా అధ్యక్షులుగాను బోడా వాల్యా కార్యదర్శిగాను 9 మందితో కమిటీని ఎన్నుకొన్నారు.

గుండివారిగూడెం గ్రామ కమిటీకి లాపుడ్యా భద్రయ్యా అధ్యక్షులుగాను, గుండు భద్రయ్య కార్యదర్శిగాను 7 గురితో గ్రామ కమిటీని ఎన్నుకున్నారు.

అలాగే పిచ్చికలపాడు గ్రామకమిటీకి గుండు మంగయ్య అధ్యక్షులుగాను, గుండు జోగయ్య కార్యదర్శిగాను, 7 మందితో గ్రామ కమిటీని ఎన్నుకున్నారు.

పెద్దనసీపేట గ్రామకమిటీకి సోడె వీరయ్య అధ్యక్షులుగాను కుంజాల బొజ్జి కార్యదర్శిగాను 7 గురితో గ్రామ కమిటీని ఎన్నుకున్నారు.

లక్ష్మీపురం గ్రామ కమిటీకి పూచెం రాజులు అధ్యక్షులుగాను గుండు ముత్తయ్య కార్యదర్శిగాను 7 గురితో గ్రామ కమిటీని ఎన్నుకున్నారు.

తీరంపేట గ్రామ కమిటీకి నక్కా నర్సయ్య అధ్యక్షులుగాను దేగిల భద్రం కార్యదర్శిగాను మరి 11 మంది సభ్యులతో గ్రామ కమిటీని ఎన్నుకున్నారు

ప్రతిగ్రామకమిటీ 1 కూటిదండు పత్రిక తెప్పించాలని తీర్మానం చేశారు. సమావేశంలో 2 కూటిదండు పత్రికలకు చందాలు వసూలైనవి

రాబోయే మిర్చిఏలకు పూరుకుమొక్కలు, పరికలుపులు వగైరా కూలిరేట్లు కమయంలో రోజు 1 కి 6.00 రూపాయలు చొప్పున కూలి రేటు నిర్ధారించాలని తీర్మానించారు

ప్రతిగ్రామంలోను గిరిజనులలోపాటుగా, గిరిజనేతరులకుకూడా కనీసం 5 ఎకరాల చొప్పున పంచి, పట్టా లివ్వాలని, ప్రతి గ్రామంలోను గిరిజన కార్పొరేషను వారి ద్వారా గిరిజన స్టోర్సును ఎర్పాటుచేసి గిరిజనులకు లంబాడీలకు తక్కువధరలకు నియ్యం కొన్నులు, తిక్కువధరకు బట్టలు, ఇతర అవసరపదార్థాలు అందించాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

చింతలపూడి తాలూకాలో

పశ్చిమగోదావరిజిల్లా చింతలపూడి తాలూకా కొల్లూరివారిగూడెంలో గిరిజన, వ్యవసాయ కార్మిక సంఘము సమావేశం జరిగింది. ప్రస్తుత రాజకీయ పరిస్థితులపైన ప్రధాని ఆర్థిక కార్యక్రమముగూర్చి నాయకులు వివరించారు. గ్రామ వ్యవసాయ కార్మిక సంఘమునకు శ్రీ రాజన అన్నయ్యను అధ్యక్షులుగాను, శ్రీ గోపన భీమయ్యను కార్యదర్శిగాను 5 గురి కార్యవర్గ సభ్యులుగా ఎన్నిక చేసుకున్నారు.

చింతలపూడి తాలూకా మక్కినవారి గూడెం గ్రామములో వ్యవసాయ కార్మికులు గత నెల 20 న సమావేశమై తాలూకా వ్యవసాయ కార్మిక సంఘ నాయకులు ప్రస్తుత రాజకీయ పరిస్థితిపై ప్రధాని నూతన ఆర్థిక కార్యక్రమం గురించి వివరించిన అనంతరం వ్యవసాయ కార్మిక సంఘాలకు శ్రీ కంకిపాటి వెంకయ్యను. అధ్యక్షులుగాను. శ్రీయుసన్నంపల్లి గురవయ్యను కార్యదర్శిగాను 7 గురిని కార్యవర్గ సభ్యులుగాను ఎన్నుకొని సంఘాన్ని కర్మించుకున్నారు

చింతలపూడి తాలూకా గణేశర గ్రామ వ్యవసాయ కార్మికులు గతనెల 23న సమావేశమై శ్రీ కాజు కిష్టయ్య అధ్యక్షులుగా శ్రీ గార్లపాటి ప్రసాదు కార్యదర్శిగా మరో 7 గురుగల కమిటీలో వ్యవసాయ కార్మిక సంఘాన్ని ఏర్పాటు చేసుకున్నారు

తాలూకా వ్యవసాయ కార్మిక నాయకులు సమావేశానికి హాజరై దేశ రాజకీయ పరిస్థితులు, ప్రధాని నూతన ఆర్థిక కార్యక్రమం గురించి వివరించారు.

అయినాపురంలో జనరల్‌బాడీ

జనగామ తాలూకా అయినాపురం గ్రామములో గత నెల 27 న వ్యవసాయ కార్మిక సంఘ కార్యకర్తల జనరల్‌బాడీ సమావేశం శ్రీ నర్సయ్య అధ్యక్షతన జరిగింది. సమావేశానికి 200 మంది హాజరయ్యారు,

ప్రదేశ్ రైతు సంఘ నాయకులు శ్రీయుల్లి రామచంద్రారెడ్డి జాతీయ, అంతర్జాతీయ పరిస్థితులను, ప్రధాని ప్రకటించిన ఆర్థిక కార్యక్రమాన్ని వివరించారు తాలూకా వ్యవసాయ కార్మిక సంఘ అధ్యక్షులు శ్రీ నర్సింహారెడ్డి వ్యవసాయ కార్మికుల తక్షణ సమస్యల పరిష్కారానికై [illegible] పరిస్థితిలో 20 అంశాల కార్యక్రమాన్ని [illegible] అమలుకు తమకుపోవలసిన అవసరాన్ని వివరించారు.

శ్రీ నర్సయ్య అధ్యక్షులుగా, శ్రీ భూపతి రెడ్డి కార్యదర్శిగా మరో 14 మందితో కమిటీని ఎన్నుకున్నారు.

కనిగిరి తాలూకా వ్యవసాయ కార్మిక మహాసభ

కనిగిరి, సెప్టెంబరు 8

వెనుకబడిన తరగతులకు చెందినవారు పెట్టుకున్న రుణదరఖాస్తులకు గ్రామకరణాలు సహకరించేట్లు చర్యలు తీసుకోవలసిందిగానూ, తిరిగి పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలను అరికట్టేలా ఇటీవల ఇక్కడ జరిగిన కనిగిరితాలూకా వ్యవసాయ కార్మికసంఘ మహాసభ ప్రభుత్వాన్ని కోరింది.

గత నెల 31 వ తేదీన జరిగిన యీ మహాసభకు షేక్ హామియా అధ్యక్షత వహించారు. 20 గ్రామాల నుండి 200 మంది ప్రతినిధులు మహాసభకు హాజరు అయ్యారు.

మహాసభలో జిల్లా వ్యవసాయ కార్మిక సంఘ కార్యదర్శి శ్రీ మిడతల వెంకట సుబ్బయ్య, జిల్లా కమ్యూనిస్టు నాయకులు శ్రీ కె. గురుస్వామిరెడ్డి జాతీయ, అంతర్జాతీయ పరిస్థితి వివరించి, ప్రస్తుత దేశ పరిస్థితిలో 20 అంశాల ఆర్థిక కార్యక్రమాన్ని అమలు జరిపించుకోవలసిన అవసరాన్ని వివరించారు.

గత మహాసభనుండి యిప్పటి వరకు జరిగిన కార్యకలాపాలపైనా, సంఘ నిర్మాణం గురించి, బట్టులెళ్ళ, పరువారిపల్లె, లక్ష్మీసర్వాపురం, తుమ్మగుంటలలో జరిగిన పోరాటాలపై శ్రీ సయ్యద్ హనీఫ్ నివేదిక సమర్పించారు.

అనంతరం తాలూకాసంఘ అధ్యక్షులుగా శ్రీ యస్. పాచ్చామియా, ఉపాధ్యక్షులుగా శ్రీ కరెటి కొండయ్య, కార్యదర్శిగా శ్రీ కోమటిగుంట భీమయ్య, సహాయ కార్యదర్శిగా శ్రీ యస్. మీరా సాహెబ్, మరో 12 మందితో కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు.

నాగార్జునసాగర్ కుడి కాల్వను కనిగిరికి సత్వరమే తీసుకువచ్చేలా మహాసభ ఒక తీర్మానంలో ప్రభుత్వాన్ని కోరింది.

పత్తూరు గ్రామ బంజరు భూములకు పట్టాలు

అధికార్లవద్దకు రాయబారం

కడప, సెప్టెంబరు 8

కడపజిల్లా, కడప తాలూకా ఖాజీపేట ఫిర్కా పత్తూరు గ్రామంలో 800 నుండి 900 ఎకరాల వరకు బంజరు భూమి వున్నది. అది యింకా పూర్తిగా సర్వేకాలేదు. ఈ భూమి ఆ గ్రామంలోని హరిజనులకు తదితర భూమిలేని నిరుపేదలకు దక్కకుండా ఆ గ్రామ కరణం వారిని అనేక విధాలుగా మోసగిస్తూ అర్హులేనివారికి డబ్బు తీసుకొని పట్టాలు యిస్తున్నారు పేదలకు అన్యాయం చేస్తున్నారు. పట్టు ప్రక్కన గ్రామాలలోనూ అనేక కథలుగా చెప్పుకొంటున్నారు మోసాలతో పనిగా చేసారిన హరిజనులు, యితర పేదలు యిటీవల కడపజిల్లా కమ్యూనిస్టుపార్టీ అధ్యక్షులు వచ్చి వారి దుస్థితిని గూర్చి తెలియజేసినారు. వెంటనే జిల్లా వ్యవసాయ సంఘ సహాయ కార్యదర్శి శ్రీ యస్. ఈశ్వర రెడ్డి, పార్లమెంటు సభ్యులు శ్రీ వై. ఈశ్వరరెడ్డి వారిని జిల్లా రెవెన్యూ ఆఫీసరు, రెవెన్యూ డివిజనల్ ఆఫీసరుల దగ్గరకు తీసుకొనివెళ్ళి ఆ భూములను పట్టాలు యిచ్చేందుకు తగు చర్య తీసుకొనవలసినదిగా కోరారు.

ఎమ్యూ డివిజనల్ ఆఫీసరు సహకార మిస్తూ భూములు సర్వే చేయిస్తున్నామని, అర్హతలేనివారి స్వాధీనంలోవున్న భూమిని వెంటనే స్వాధీనం చేసుకొని ప్రథమంలో కుటుంబానికి ఒక ఎకరావంతున నూరు కుటుంబాలకు సాగుచేసుకొనుటకు యిస్తామని చెప్పారు.

జిల్లా వ్యవసాయకార్మికసంఘ నాయకులు శ్రీయుతులు యస్. ఈశ్వరరెడ్డి, జి. దేవదాసులు ఆ గ్రామానికివెళ్ళి 100 కుటుంబాల హరిజనులను సమావేశపరచి, గ్రామ కమిటీని ఏర్పరచి, మొత్తం బంజరు భూమి సంతటిని సాధించుకొనేందుకై ఐక్యంగా వుండవలసిందిగా ఉద్బోధించారు.

హరిజనులపై బూస్వాముల దౌర్జన్యాలు:

ఆదిమూర్తిపురంలో

కావలి, సెప్టెంబరు 8

కావలి తాలూకా ఆదిమూర్తిపురంలో గత సంవత్సరం హరిజనులకు, గిరిజనులకు (యానాది) బంజరు భూములకు పట్టాలు యివ్వడం జరిగింది. సదరు పట్టా ఉత్తరువులను ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి శ్రీ భట్టం శ్రీరామమూర్తి స్వయంగా పేదలకు అందజేశారు. కొగితాల మీద సర్వే-డివిజన్ వగైరాలు జరిగియున్నాని భూములు మాత్రం పేదలకు దక్కడంలేదు అనాదిగా వాటిని అక్రమించుకొనియున్న భూస్వాములు మాత్రం పేదలను భూములలోనికి రానుండా తరుముతున్నారు.

గత నెల 27న పేదలు భూములు దున్నుకొనుటకు అరకలు కట్టుకొని భూములలోకి పోగా గ్రామంలో మోతుబరులైన చిమ్మలి రామానాయుడు సర్రా రామయ్య మరికొంత మంతోకలిసి కర్రలు రాళ్లు తీసుకొని పేదలకు యివ్వబడిన భూములకి ప్రవేశించి పొలము దున్నుకొనుచుండిన పేదలపై దౌర్జన్యానికి పూనుకొన్నారు. దున్నుతున్న పశువులను కొట్టితరిమి, మనుషులను గూడా కొట్టబోయి బెదిరించారు మరలా భూములలోకి వస్తే చంపుతామని బెదిరించారు. ప్రభుత్వము వారు మాకు పట్టాలిచ్చారు. అని చెబితే "ఎవర్రా ప్రభుత్వంవారు మీకు పట్టాలివ్వడానికి" అని దూషణగా మాట్లాడినారు. అంతట పేద హరిజన గిరిజనులు కావలికివచ్చి, ప్రధాన మంత్రికి, జిల్లా కలెక్టరుకు కావలి తహశీల్దారుకు ఇంకా తదితర అధికార అనదికారులకు అర్జీలు పంపుకొన్నారు. ఈ సందర్భములో నెల్లూరుజిల్లాసమితి సభ్యులు, న్యాయవాది అయిన శ్రీ పి. వి. నరసింహారావుగారు తాలూకా కమ్యూనిస్టు సమితి సహాయ కార్యదర్శి పి. పి. సుబ్బారావు తహశీలుదారుగార్ని కలుసుకొని పరిస్థితిని వివరించి తక్షణం చర్యలు తీసుకొని పేదలకు న్యాయం చేయవలసిందిగా కోరినారు.

కరీంనగర్ ఆర్. ఎం. ఎస్. మూడవతరగతి ఉద్యోగుల సంఘ సమావేశం

కరీంనగర్, సెప్టెంబరు 8

అఖిలభారత ఆర్. యం యస్ మూడవ తరగతి ఉద్యోగుల సంఘ స్థానికశాఖ వార్షిక సమావేశం గతనెల 31 న జరిగింది.

సమావేశంలో రాష్ట్రసంఘ కార్యదర్శి శ్రీ యం. సుబ్బారావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

గతసంవత్సరానికి సంఘ అధ్యక్షులుగా శ్రీ హనూయిన్‌ఖాన్, కార్యదర్శిగా శ్రీ వి. రామేశము, కోశాధికారిగా శ్రీ జి. మల్లయ్య, ఆడిటరుగా శ్రీ సర్వనారాయణరావు ఎన్నికయ్యారు.

రేపల్లవార్తలు

రజక జనసేవాసంఘ సమావేశం

రేపల్లె, సెప్టెంబరు 7

ప్రధాన మంత్రి ప్రకటించిన 20 అంశాల ఆర్థిక కార్యక్రమానికి గిటీవల సమావేశమైన రేపల్లె తాలూకా రజక జనసేవాసంఘ సమావేశం పూర్తితోడ్పాటును ప్రకటించింది సమావేశానికి సంఘ అధ్యక్షులు శ్రీ దూళిపూడి నాంబయ్యరావు అధ్యక్షతవహించారు.

సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ పులిరెడ్డి నాగేశ్వరరావు సంఘ కార్యక్రమాన్ని వివరించి తీర్మానాలను ప్రవేశపెట్టారు

వ్యవసాయకూలి నిపుణుల బృందం పర్యటన

రేపల్లె సమితిలోని ఉపూడి, నలూరు పాకా, క్రొత్తపల్లి తుమ్మల, సింగుపాలెం, కామరాజుగడ్డ, బాలగడ్డ విశ్వేశ్వరం, పెనుమూడి పేటేరు, కొడమూరు, భట్టిప్రోలు గ్రామాలలో వ్యవసాయకూలి నిపుణులు పర్యటించి ఏరియా భూములలో ఏయే ఎరువులు వాడాలో రైతులకు వివరించారు.

రేపల్లె సమితి అధ్యక్షులు శ్రీ మైనేని లాజారావు కూడా ఈబృందం వెంటవున్నారు

వ్యవసాయశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ ఎ సత్యనారాయణ ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు

జూదగృహాలపై దాడి

రేపల్లె పట్టణంలోని మెయిన్‌బజారులో గల ఉమ్మడి జూదగృహాలపై పోలీసులు ఇటీవల దాడిచేసి పెద్దలు, మృత్యుంజయులవాలు, నీలకొలారిపాలె, మంతెనపాలెం, దూళిపూడి గ్రామాలకు చెందినవారిని అరెస్టు చేసి వారివద్దగల రు 1000 లను స్వాధీనపరచుకున్నారు.

జూదగృహాలను రెండవతరగతి జుడిషియల్ మేజస్ట్రేట్ రు. 50 చొప్పున జరిమానా విధించారు.

ఈ దాడికి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ కె. అచ్యుతరామయ్య, సబ్‌ఇన్‌స్పెక్టర్ శ్రీ జె రమణ నాయకత్వం వహించారు.

దీనితో పట్టణంలోని ఇతర ప్రాంతాలలోని జూదగృహాలను మూసివేశారు.

ఉప్పిపాలెం దేవస్థానాల ధర్మకర్తల బోర్డు

రేపల్లె తాలూకా ఉప్పిపాలెం చెన్నమల్లేశ్వరస్వామి చెన్నకేశవస్వామి దేవస్థానములకు 7 గురితో ధర్మకర్తలబోర్డు ఏర్పాటు చేయబడింది

మేనేజింగ్ ట్రస్టీగా శ్రీ నారాయణబాబు నియమింపబడ్డారు.

ఈ దేవాలయాల క్రింద 84 ఎకరాల మాగాణి వున్నది.

న్యూఢిల్లీ, సెప్టెంబరు 11

విజిళాంగళాళకు చెందిన పార్లమెంటరీ సలహాసంప్రదింపుల కమిటీ నేడిక్కడ సమావేశమై ఉపఖండం పరిస్థితిపై చర్చించింది ఈ విషయంపై సభ్యులు వివిధ అభిప్రాయాలను వ్యక్తం చేశారు బంగ్లాదేశ్ పాక్‌లతో భారత సంబంధాలపై చర్చలు జరిగాయి.

భిలాయ్ ఉక్కు కర్మాగారంచే రు.6 కోట్ల విదేశీ మారకం ఆర్జన

రాయపూర్, సెప్టెంబరు 11

భిలాయ్ ఉక్కు కర్మాగారం ఈ సంవత్సరం రు 6.8 కోట్ల విదేశీమారకద్రవ్యాన్ని ఆర్జించిన కర్మాగారం జనరల్ మేనేజరు శ్రీ యస్ ఆర్. జైన్ విలేకరుల సమావేశంలో తెలియజేశారు.

ఆగస్టునెలలో 1.8 కోట్ల టన్నుల ఉక్కును ఎగుమతిచేయడం జరిగిందని తెలియజేశారు.

కర్మాగారానికి చెందిన అన్ని యూనిట్లలో పని ఎంతో మెరుగ్గా జరుగుతున్నదని చెప్పారు.

కర్మాగారం లక్ష 96 వేల టన్నుల ఉక్కు దూలాలను, లక్ష 65 వేల టన్నుల ఉక్కును ఉత్పత్తి చేసిందని చెప్పారు

సత్వరమే చిలకలూరిపేట నీటిసరఫరా పథకం పూర్తి చేయాలి

ఏరియా యువజన సమాఖ్య విజ్ఞప్తి

చిలకలూరిపేట, సెప్టెంబరు 8

3½ సంవత్సరాలక్రితం పూర్తిఅయిన చిలకలూరిపేట నీటిసరఫరా పథకాన్ని త్వరితగతిని పూర్తిచేయవలసిందిగా చిలకలూరిపేట ఏరియా యువజన సమాఖ్య సర్వసభ్య సమావేశం ఒక తీర్మానంలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది

గతనెల 24 న జరిగిన ఈ సమావేశానికి శ్రీ సి. ఆర్ మోహనరావు అధ్యక్షత వహించారు.

సమావేశ ప్రారంభంలో రజని పామిదత్, ముత్తిబుర రహమాన్, జి రాధాకృష్ణమూర్తి తదితరుల మృతిపట్ల సభ సంతాపాన్ని వ్యక్తం చేసింది.

జిల్లా యువజన సమాఖ్య అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శ్రీ బి స్టాలిన్‌బాబు, శ్రీ ఎ. నాగేశ్వరరావులు సమావేశంలో జాతీయ, అంతర్జాతీయ పరిస్థితిని, యువజనుల కర్తవ్యాలను వివరించారు. చిలకలూరిపేట ప్రాంతీయ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ కె. నరసింగరావు కూడా సమావేశంలో ప్రసంగించారు.

చిలకలూరిపేటలో అగ్నిమాపక కేంద్రాన్ని, పట్టణ పోలీసిస్టేషన్‌ను నెలకొల్పాలని సమావేశం కోరింది.

ప్రధాని ప్రకటించిన ఆర్థిక కార్యక్రమానికి పూర్తి తోడ్పాటును ప్రకటించింది.

తరువాత ఏరియా యువజన సమాఖ్య అధ్యక్షులుగా శ్రీ సి ఆర్. మోహనరావు ఉపాధ్యక్షులుగా శ్రీ తోట నరసింహారావు, ప్రధాన కార్యదర్శిగా శ్రీ షేక్ అబ్దుల్ ర

దక్షిణ మధ్య రైల్వే

పబ్లిక్ నోటీసు

మంగళగిరి రైల్వేస్టేషనులో వాటిపారం స్టాల్ కాంట్రాక్టు ఒక సంవత్సరానికి తీసుకొనుటకు అనుభవంగల హోటల్‌వారులు, ప్రసిద్ధి చెందిన కేటరింగ్ సంస్థలు రిజిష్టర్డు వెండర్స్, కో ఆపరేటివ్ సొసైటీలు వాలెంటరీ ఆర్గనైజేషన్స్, మహిళా సమితులు నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి వాటర్ మీయు ఎలక్ట్రికల్ ఎనర్జీ ఛార్జెస్ మినహా లైసెన్స్ ఫీ రు 588 లు ఈ మొత్తం కాంట్రాక్టు కాలంలో మార్చవచ్చును దరఖాస్తులు యీ క్రింది సంతకందారునికి 21-9-1975 వ తేదీ లోపల చేరాలి

షరతులు, నిబంధనలకు సంబంధించిన పూర్తి వివరాలు యీ క్రింది సంతకందారునుండి పొందవచ్చును

డివిజనల్ సూపరింటెండెంట్,
(కమ్మర్షియల్) విజయవాడ

PUB 257/75 76

గ్రామ పంచాయతీ కార్యాలయము, నూతక్కి

టెండరు నోటీసు

Roc No 13/75 Date 10-9-75

గుంటూరుజిల్లా నూతక్కి గ్రామ పంచాయతీకి 1975-76 సంవత్సరమునకు ఈ దిగువ సదసూచించిన రబ్బీరోడ్ల పనులకుగాను సదరు గ్రామపంచాయతీ కార్యనిర్వాహక అధికారిచేగాని, వారిపని అధికారము పొందిన వారిచేగాని ది 22-9-75 వ తేదీ మధ్యాహ్నం 3 గంటల వరకు సదరు పంచాయతీ ఆఫీసునందు సీలు పెండ్లు రిజిష్టర్డు కంట్రాక్టర్లు నుండి మాత్రమే స్వీకరింపబడును అదేరోజు మధ్యాహ్నం 3.30 గంటలకు హాజరైన టెండరుదార్ల లేక వారి ఏజెంటు సమక్షమున తీసుకొనబడిన టెండరు తెరువబడును షరతులు, ఇతర విషయములు ఆఫీసు పనిచేయు వేళలందు తెలుసుకొనవచ్చును

వ నెం	వివరములు	ఎస్టిమేటు	ధరావతు
1	నూతక్కి గ్రామ పంచాయతీ ఏరియాలో 3 రబ్బీష్ రోడ్ల పనులు చేయుట	రు 6000/-	రు 300/-

(సం) కె వీరరాఘవయ్య
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు
నూతక్కి గ్రామ పంచాయతీ

స్వేచ్ఛా సక్రమ ఎన్నికల నిర్వహణకు కోర్టు పరిశీలన విధిగా అవసరం కాదు

సుప్రీంకోర్టులో శ్రీ అశోక్ సేన్ వాదన కొనసాగింపు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 1

ఎన్నిక జరిగిన తర్వాత అది సక్రమంగా జరిగిందా, లేదా అన్న విషయంలో కోర్టు పరిశీలన వుండాలన్నది స్వేచ్ఛాయుతంగా సక్రమంగా ఎన్నికల నిర్వహణకు విధిగా వుండాల్సిన షరతు కాదని ప్రధాని తరపు న్యాయవాది శ్రీ ఎ కె సేన్ నేడు సుప్రీం కోర్టులో చెప్పారు

ప్రధాని ఎన్నికల వివాదానికి సంబంధించి ప్రస్తుతం కోర్టు ముందున్న అప్పీలులో పుట్టిన్నమైన 39 వ రాజ్యాంగ సవరణ చట్టం సక్రమమైనదా కాదా అన్న సమస్యపై శ్రీ సేన్ తన వాదనలను కొనసాగిస్తున్నారు.

స్వేచ్ఛాయుతంగా, సక్రమంగా ఎన్నికల నిర్వహణకై పార్లమెంటు చట్టరీత్యా చేసిన, ఏర్పాట్లను కోర్టు దృష్టికితెస్తూ ప్రధాని, స్పీకర్ పదవుల్లో వున్న వారి ఎన్నికల వివాదాల పరిష్కారానికి ప్రత్యేక ఏర్పాటు రూపొందించి కోర్టు పరిశీలనకు తొలగించడం రాజ్యాంగ సవరణ రాజ్యాంగ మౌలిక లక్షణమైన ప్రజాస్వామ్య వ్యవస్థకవసరమైన స్వేచ్ఛాయుత సక్రమ ఎన్నికల నిర్వహణ సూత్రాలు నుల్లంఘిస్తున్నట్లు చెప్పడం సరికాదని అయన పేర్కొన్నారు ఎన్నికల పరిశీలనలు వెలువడే ముందుగాని, తర్వాతగాని జరిగే అక్రమ పద్ధతుల నివారణకు యితర పథాలుగా ఏర్పాట్లు ఉండాలన్నది కాని అదే ఎన్నికల సక్రమ నిర్వహణకు అత్యవసర, అవిభాజ్యమైన షరతు అన్నది ప్రస్తుత వివాదాంశమని శ్రీ సేన్ సమాధాన మిచ్చారు అక్కడికక్కడే వివాదాల పరిష్కారం అన్నది అవరసాధ్యమా అని న్యాయమూర్తులడిగిన ప్రశ్నకు సమాధానంగా కొన్ని ఆరోపణలపై తిరిగి పోలింగ్ జరపవలసిందిగా ఎలెక్షన్ కమిషన్ ఆదేశాలిచ్చిన ఉదాహరణలిప్పటికెన్నో వున్నాయని శ్రీ సేన్ పేర్కొన్నారు

ఎన్నికలసంతరం వివాదాల పరిష్కారం అన్నది భారత ప్రజాస్వామ్య వ్యవస్థ ప్రమాణాలమేరకు అవసరమై నడిగావున్నట్లుందనీ, అసలు ఎన్నికల అంతరం వివాదాల పరిశీలనంటూ లేనట్లయితే అది అందరికీ వర్తించాలిగదా అని న్యాయమూర్తి శ్రీ వై వి చంద్రచూడ్ ప్రశ్నించారు

అక్కడికక్కడే వివాదాల పరిష్కారం గాని నిర్ణీత వాస్తవాలను, ప్రమాణాలను దృష్టిలో పెట్టుకొని ప్రధాని ఎన్నికను ఈ సవరణ చెలుపుడి చేసిందనీ ఆ విధానాన్ని కోర్టు పరిశీలన నుండి తొలగించిందనీ అన్నారు స్వేచ్ఛాయుత, సక్రమపద్ధతులలో ఎన్నికల నిర్వహణ ప్రజాసామ్య మౌలిక ప్రాతిపదికల్లో ఒకటన్న ప్రతివాది తరపు న్యాయవాది శ్రీ శాంతిభూషణ్ వాదనకు మీ సమాధానం ఏమిటన్న ప్రధాన న్యాయమూర్తి శ్రీ ఎ యన్ రే ప్రశ్నకు జవాబిస్తూ శ్రీసేన్ వాదన కొంతకు అదిఅవసరమే అంగీకరించినప్పటికీ అప్పటికప్పుడు అక్కడే జరిగే అక్రమాలను నివారించేందుకు, నివారించేందుకు ప్రత్యేక యంత్రాంగం వుండేదాలనీ ఎన్నిక జరిగిన తర్వాత విధిగా కోర్టు పరిశీలన వుండాల్సిన అవసరం లేదనీ అన్నారు

నాగరిక దేశాల రాజ్యాంగాల్లో ఎన్నికల అనంతరం వివాదాల పరిశీలనకై ఏర్పాట్లు న్యాయి కదా అని న్యాయమూర్తి శ్రీ కె కె మాథ్యూ అడిగారు అసలు కొన్ని వివాదాల సంభవాన్ని బట్టి అసలు ఎన్నికలనంతరమే వుత్పన్నమవుతాయి గదా అన్ని మరో న్యాయమూర్తి శ్రీ హెచ్ ఆర్ ఖన్నా ప్రశ్నించారు

ఎన్నికల తర్వాత ఆ వివాదాలను పరిశీలించే ఏర్పాటు అనేది విలువైన విజ్ఞతాయుతమైన పద్ధతి అయితే కావచ్చు కాని అదే ఎన్నికల సక్రమ నిర్వహణకు అత్యవసర, అవిభాజ్యమైన షరతు అన్నది ప్రస్తుత వివాదాంశమని శ్రీ సేన్ సమాధాన మిచ్చారు అక్కడికక్కడే వివాదాల పరిష్కారం అన్నది అవరసాధ్యమా అని న్యాయమూర్తులడిగిన ప్రశ్నకు సమాధానంగా కొన్ని ఆరోపణలపై తిరిగి పోలింగ్ జరపవలసిందిగా ఎలెక్షన్ కమిషన్ ఆదేశాలిచ్చిన ఉదాహరణలిప్పటికెన్నో వున్నాయని శ్రీ సేన్ పేర్కొన్నారు

ఎన్నికలసంతరం వివాదాల పరిష్కారం అన్నది భారత ప్రజాస్వామ్య వ్యవస్థ ప్రమాణాలమేరకు అవసరమై నడిగావున్నట్లుందనీ, అసలు ఎన్నికల అంతరం వివాదాల పరిశీలనంటూ లేనట్లయితే అది అందరికీ వర్తించాలిగదా అని న్యాయమూర్తి శ్రీ వై వి చంద్రచూడ్ ప్రశ్నించారు

అక్కడికక్కడే వివాదాల పరిష్కారం వల్ల దీర్ఘకాలం వివాదాలు కొనసాగే పరిస్థితి తొలగిపోతుందనీ, తద్వారా సాక్ష్యాధారాలు సృష్టించే అవకాశం వుండదనీ శ్రీ సేన్ అన్నారు.

ఎన్నికలనంతరం వివాదాల పరిశీలనకు లేక్షన్లేటర్, కోర్టు, ట్రిబ్యునల్, ఎలెక్షన్ కమీషన్ ఏదైనాకాని ఒక యంత్రాంగం వున్నప్పుడే అక్రమ పద్ధతులకు సంబంధించి అన్ని విషయాలు వెలుగులోకి వస్తాయి కదా అని న్యాయమూర్తులు శ్రీయుతులు జస్టిస్ బ్రాన్లు ప్రశ్నించారు

అయితే అలాంటి యంత్రాంగం ఎన్నికల తర్వాతనే పరిశీలించేది అయివుండాలని ఏముంది, ముందుగానే ఎదాంచేసి అయి వుంటే చాలుగదా అని శ్రీ సేన్ సమాధానమిచ్చారు.

అక్రమ పద్ధతులకు సంబంధించి వచ్చే ఆరోపణలకు సమాధానం చెప్పుకోనే అవకాశం పుచాలన్నది ఎన్నికలు స్వేచ్ఛగా, సక్రమంగా నిర్వహించడానికి అవసరంకాదా అని ప్రధాన

భీమడోలు కోఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీ

కావలెను

సెంట్రిఫ్యూగల్ * సెంట్రిఫ్యూగల్ మేట్‌హోపర్ అటెండెంట్స్ * కేన్ కారియర్ డ్రైవర్ * బ్యాగస్సీ ఎలివేటర్ అండ్ క్యారియర్ అటెండెంట్ * టర్బయిన్ అటెండెంట్స్ * స్విచ్‌బోర్డు అండ్ మోటార్ అటెండెంట్స్ * జ్యూస్ సూపర్‌వైజర్లు, జ్యూస్ హీటర్ వర్కర్స్/జ్యూస్ వెయింగ్ వర్కర్స్ పాన్‌మెన్ * క్రిస్టలైజర్ వర్కర్ * మిల్ జ్యూస్ పంప్ అటెండెంట్స్ అండ్ ఫీడ్ వాటర్ పంప్ అటెండెంట్స్ * ఆయిల్ మెన్ * వెల్డర్స్ * బ్లాక్‌స్మిత్ * హామర్‌మన్ * మెషినిస్ట్ (టర్నర్ - కమ్ - మెషినిస్ట్) * కార్పెంటర్ (కార్పెంటర్ - కమ్ - పాటర్న్ మేకర్).

ఈ వృత్తులలో అనుభవం గలవారు మాత్రమే దరఖాస్తులు పంపవలెను.

పేరు, వయసు, అర్హతలు, అనుభవము, ప్రస్తుత వేతనము, కోరుతున్న వేతనము, ఇతర షరతులు, నిబంధనలతోగల దరఖాస్తులు క్రింది సంతకపుదారునికి 25-9-75 వ తేదీలోగా అందవలెను.

భీమడోలు-534425
తేది. 10-9-1975

మేనేజింగ్ డైరెక్టర్,
ది వెస్ట్ గోదావరి
కోఆపరేటివ్ షుగర్స్ లిమిటెడ్.

రేడియో

అదివారం సెప్టెంబరు 14

శక 1897 *** భాద్రపద 23

హైదరాబాద్ (ఎ)

405.4 మీ. (740 కి. హె.)

6-00 వందే మాతరం 6-10 భక్తి రంజని - అయ్యాల రామాయణ కీర్తనలు: 7.15 "అమర వాణి": 8.20 టి. టి. సీత గాత్రం: 9-10 మీరు కోరిన పాటలు: 1-10 చిత్రసీమ - మల్లమ్మ కథ, రహస్యం: 1-10 బాల నోదం "ఇష్టతిక్కన"సీరియల్ నాటిక - 2 వ భాగం: 5-30 బంగారి బాయి గాత్రం, న దకుమార్ - తబ్లా: 7.45 ఈ మానవు పాట: 7-50 "పర్యావరణ కుటుంబాల్లో కట్నాల సమస్య" - ప్రసంగం: 8-30 జానపద గేయాలు: 8.45 లలిత సంగీతం - ఇంపిరంగారావు: 9-30 హరికథ: 10-30 వాతావరణ సూచన, ప్రసారం సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కి. హె.)

6-00 వందేమాతరం, శుభోదయం ప్రసార విశేషాలు; 6-05 భక్తిరంజని. దేశభక్తి గేయం, సదాశివ బ్రహ్మేంద్ర కీర్తనలు, నన్నులిగీతాలు; 7-30 చెళుకలు; 7.45 హిందీ పాఠం; 8-20 బొమ్మలు; 9-10 మహేంద్రవాడ పావనశాస్త్రి - గాత్రం, ఎస్.సి.హెచ్ కృష్ణమాచార్యులు - వయొలిన్ ఎం రాధాకృష్ణమూర్తి - మృదంగం: 11-45 చిత్రతరంగిణి - రామకథ: 1-20 చిత్రతరంగిణి. బాపు, కవిత, కథానాయకుని కథ; 2-10 జి. రామమోహనరావు - వయొలిన్. చదలవాడ కృష్ణమూర్తి - మృదంగం: 3-10 'అయి (ని) నాటకం, సమర్పణ - చైతన్య భారతి - విశాఖపట్టణం: 5.30 హైదరాబాద్ వలె; 6-20 "బొన్నా - పొన్నా"; 8 00 ఈ మానవు పాట; 8-05 'సీతాపతి గారి పంపారం' - సీరియల్ రూపకం: 8-15 సమస్యాపూరణం; 8-30 జానపద గేయాలు: 8-30 "భక్త రామదాసు" కూచి వీరభద్ర శర్మచే కథా కాలక్షేపం; 10-30 ప్రసార సమాప్తి.

విశాఖపట్టణం

322.6 మీ. (936 కి. హె.)

ప్రసారము - I

6-00 వందేమాతరం, మంగళధ్వని; 6-05 భక్తిరంజని - జియదేవుని అష్టపది, క్రైస్తవ భక్తి గేయాలు: 6-30 పుష్పాంజలి - భక్తి గేయాలు - స్వర్ణ కౌరి, మహాదుంత్రి తిమ్మరుసు, భక్త కబీరు:

ప్రసారము - II

1-20 మదురిమ - మనుషులు - మట్టి బొమ్మలు, శాంతి నివాసం, కర్ణ:

(I, II ప్రసారాలలో మిగిలా కార్యక్రమాలు విజయవాడ వలె)

ప్రసారము - III

5-30 గిరిజనుల కార్యక్రమం: 6-45 చిత్రరంజని- బంగారు కలలు, అమాయకురాలు, ఖైదీ బాబాయ్: 8-45 మనోరంజని - శ్రోతలు కోరిన పాటలు:

0 0 వాతావరణ నూచన, ప్రసార సమాప్తి

(మిగిలా కార్యక్రమాలు హైదరాబాదు వలె)

కడప

333 మీ (90 కి హె)

ప్రసారము

6-00 వందే మాతరం: 7 45 సంగీతామృతం మదురై సోమసుందరం - గాత్రం 9 30 అభిరుచి - శ్రోతలు కోరిన పాటలు

ప్రసారము II

1-10 చిత్రజగత్తు - ఎల్లెటూరి బావ జీవన తరంగాలు

ప్రసారము III

5 30 వెన్నెల రేయి సినిమాపాటలతో కూర్చిన రూపకం

(మిగిలా కార్యక్రమాలు హైద్రాబాద్ వలె)

రెండు పుస్తకాల ఆవిష్కరణ

హైదరాబాద్, సెప్టెంబరు 12

భగవద్గీతను ఉర్దూ అనువాద గ్రంథాన్ని సంస్కృత నాటకాలపై ఉర్దూలో వ్రాసిన పరిశోధన గ్రంథాన్ని రాష్ట్రపతి శ్రీవరాహగిరి అలీ అహ్మద్ నిన్న ఆవిష్కరించారు

ఈ రెండు పుస్తకాలను అబ్దుల్ కలాం అజాద్ ప్రాచ్య విద్యా పరిశోధనాసంస్థ ప్రచురించింది



ప్రపంచ ఇండియన్ డిషెస్‌కు
బ్లూనైల్ రెస్టారెంట్ & బార్ కు
దయచేయండి
భోగ్: 61000 కార్పొరేట్ ఆఫీస్ రోడ్ విజయవాడ 2





తెలుగు చిత్రచరిత్రలో నూతనాధ్యాయం ప్రారంభించిన
శ్రీరామచిత్ర
51 వరోజు ముత్యాలముగ్గు ముచ్చట్లు

హైదరాబాదులో తెలుగువారికేకాక అన్నిభాషలవారూ అన్నితరగతులవారూ సకుటుంబంగా వచ్చి పదే పదే చూస్తున్న అత్యద్భుత చిత్రం
రాజధానిలో 25 వారాల సూపర్ హిట్ చిత్రాల రికార్డులను 50 రోజులలోనే అవలీలగా దాటిపోయిన అత్యుత్తమ చిత్రం
సుదర్శన్ 70MM థియేటర్‌లో 112 ఫుల్ హౌస్ ప్రదర్శనలు (35 రోజులకు పైగా) కడిచి 430000 వసూలు చేసి ఈనాటికి ఆల్ టైం రికార్డు సృష్టించింది

ఏలూరు చరిత్రలోనే నేటివరకు ఏ పాటలోనూ ఏ చిత్రానికీ రానంత కలెక్షన్ 50 రోజులకు 1,50,000 పైగా వసూలు చేసింది
విశాఖపట్నంలో 2,70,000, వసూలు చేసింది. రాజమండ్రి కాకినాడ పట్నాల్లో థియేటర్‌కి 1,60,000 పైగా వసూళ్లు చేసినది.
భీమవరం వంటి వూళ్లలో లక్షకు పైగా వసూలు చేసింది
ఎప్పుడూ సినిమాలు చూడని వారూ ఎప్పుడో ఏడాదికోసారి చూసేవారూ కూడా నాలుగైదు సార్లు చూస్తున్నారు. అప్రయత్నపూర్వకంగా చూసేవారికి ఇదో అలవాటుగా మారింది. తరచుచూసే వారికి ముత్యాలముగ్గు చూడడం తప్పనిసరి నియమం అయింది ఇవి అదృష్టం పొందిన చిత్రం ఇదొక్కటే!

అన్నపూర్ణ విడుదల

ANNAPURNA

"ముత్యాల ముగ్గు" సినీ నవల (రెండవ ముద్రణ) రు. 3-50. ప్రతులకు: నవోదయ పబ్లిషర్స్, విజయవాడ-2.